

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 13-7-2025 పేజీలు: 19


విశాఖ వేదికగా ఆగస్టు 8 నుంచి

## ఏపీఎల్ సీజన్-4




- ఏసీఏ స్టేడియంలో ఏపీఎల్ మ్యాచ్ లు..
- 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో ప్లేయర్స్ అక్షన్
- మొత్తం 25 మ్యాచ్ లు
- విశాఖ వేదికగా అన్ని మ్యాచ్ ల నిర్వహణ
- మీడియా సమావేశంలో
- ఏసీఏ అసోసియేషన్ వివరాలు వెల్లడి

(మేజర్ న్యూస్, విశాఖ స్పోర్ట్స్)

విశాఖ వేదికగా ఆగస్టు ఎనిమిది నుంచి ఏ పీ ఎల్ మ్యాచ్లను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మ్యాచ్ లకు సంబంధించి ఈ నెల 14న ప్లేయర్స్ ఆక్షన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 25 మ్యాచ్లను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసిఏ కౌన్సిల్ చైర్మన్ సృజయ కృష్ణ రంగారావు మాట్లాడుతూ (తరువాయి 2వ పేజీలో)

స్వధార్ హోంలో యువతుల

## మిస్సింగ్ మిస్టరీ




- ఇప్పటికే 50 మందికి పైగా మిస్సింగ్..!
- తాజాగా ఆరుగురు యువతులు అదృశ్యం అయినట్లు సమాచారం !
- పెందుర్తి పోలీసు స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు ?
- స్వధార్ హోం భద్రత పై ఆరోపణలు
- అదృశ్యమైన మహిళల జాడ..అనుమానలే..!
- కోర్టు ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న స్వధార్ హోమ్
- పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలి సీపీకి మహిళ సంఘాలు విజ్ఞప్తి..

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

పెందుర్తి లో గల స్వధార్ హెూమ్ లో వరుసగా యువతలు మిస్సింగ్ అవుతుండడంపై కలకలం రేగుతుంది. వివిధ కేసులలో పట్టుబడ్డ మహిళలు అలాగే వ్యభిచార కేసులలో పట్టుపడ్డ యువతులను వారి భద్రత మేర కోర్టు ఆదేశాల మేరకు ఈ స్వధార్ హెూమ్ లో ఉంచడం జరుగుతుంది. ఇటీవల కాలంలో ఇక్కడ ఉంటున్న చాలా మంది యువతులు అదృశ్యమైనట్లు తెలుస్తుంది. దీనిపై మీడియాలో కూడా వరుస కథనాలు రావడం జరుగుతుంది. స్వధార్ హెూం నిర్వాహకులు నిర్లక్ష్యం కారణంగానే అక్కడ ఉంటున్న యువతులు అక్కడి నుంచి తప్పించుకుంటున్నారని ప్రచారం జరుగుతుంది. ఈ సంఘటనలపై ఎప్పటికప్పుడు స్థానిక పెందుర్తి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అవుతున్నాయి.. కానీ చాలా వరకు అవి పెండింగ్ కేసులు గానే మిగిలిపోతుంది. తాజాగా మరో ఆరుగురు యువతులు ఇక్కడ నుంచి (తరువాయి 2వ పేజీలో)



## సింగపూర్ స్టయిల్లో కైలాసగిరి



- కొత్త రోప్‌వే... పర్యాటకులు మనస్సులు దోచే...!
- హిల్ టాప్ అందాలను మూడు కోణాల్లో చూసేలా ఏర్పాటు
- పెట్టుబడులను ఆకర్షించే దిశగా కీలక అడుగు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పర్యాటకానికి సొగసులు అద్దేందుకు వీఎంఆర్‌డీఏ నడుంబిగించింది. ఇందులో భాగంగా కైలాసగిరిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విశేషంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న కైలాసగిరిపై ప్రపంచ స్థాయి టూరిజం ప్రాజెక్టులు (తరువాయి 7వ పేజీలో)

పర్యాటక ప్రాంతంగా

## కాపులుప్పాడ బయోమైనింగ్



- 5 నగరాలకు స్వచ్ఛ జాతీయస్థాయి అవార్డులు
- విశాఖకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియల్ అవార్డు
- జీవీఎంసీ పనితీరు భేష్
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ నగరంలో గల కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డ్ నందు బయో మైనింగ్ నిర్వహణ కార్యక్రమాలు సక్రమంగా జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించాల్సిందేనని, ఘన వ్యర్థ పదార్థాలు నిలువచేసే బయో మైనింగ్ చేసిన ప్రదేశంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యాటక ప్రాంతంగా కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డ్ ను అభివృద్ధి చేస్తామని స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జిందాల్ వేస్టు టు ఎనర్జీ ప్లాంట్, జిగ్మా సంస్థ ప్రతినిధులతో కలసి కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ జరుగుచున్న ప్రదేశాన్ని పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కాపులు ఉప్పాడ డంపింగ్ యార్డులో (తరువాయి 7వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## ఏపీఎల్ సీజన్-4



మారుమూల ప్రాంతాల క్రీడా కారులకు ఇదో చక్కటి అవకాశమని వెల్లడించారు. కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఐపీఎల్ ఒక చక్కటి వేదిక అని అభివర్ణించారు. ఐపీఎల్ తరహాలోనే ఏ పి ఎల్ ను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. గడిచిన మూడూ సీజన్ల కంటే ఈ సారి మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నమని వెల్లడించారు. గతంలో 6 ఫ్రాంచైజీ లు ఉండేవి,ఈ సారి 7 ఫ్రాంచైజీ లు ముందుకొచ్చాయని చెప్పారు.ఫ్రాంచైజీలు ఫీజు 75 లక్షలు ఉండేదని నేడు అది 2 కొట్లకు పెరిగిందని అన్నారు.ప్లేయర్స్ లో టాలెంట్ ను బయటకి తీయాలంటే ఇలాంటి టోర్నమెంట్ లు అవసరమని తెలియజేశారు. గత సీజన్లో 430 మంది ప్లేయర్స్ వేలం లో పాల్గొన్నారని, ఇప్పుడు 520 మంది కీ పూల్ పెంచడం జరిగిందని తెలిపారు.ప్లేయర్స్ ని 4 కేటగిరీలో విభజించడం జరిగిందని పేర్కొన్నారు. సుమారు 9 మంది టాప్ సీడ్ లో ఉంటారని, వీరు ఇది వరకే ఇండియాకి ఆడిన వాళ్లని, ఐపీఎల్ లో ప్రతిభ కనబరిచిన ప్లేయర్స్ అని చెప్పారు.గ్రేడ్ -ఏ లో 21 మంది, గ్రేడ్ -బి లో 112 మంది, గ్రేడ్ -సి లో 378 మంది ఉన్నారని వెల్లడించారు. ఐపిఎల్ లో సుర్యవన్షి లాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్ ని వెలికితీసేందుకు ఇదో చక్కటి ప్లాట్ ఫామ్ అని అన్నారు.14 వ తేదీన రాడిషన్ బ్లూ లో ప్లేయర్స్ అక్షన్ జరగబోతుందని చెప్పారు. మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు.గత సీజన్ లో 15 మ్యాచ్ లు, ఇప్పుడు 21 లీగ్ం4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారుఏసీఏ సెక్రటరీ, సానా సతీష్ మాట్లాడుతూ

ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు జరుగుతాయని స్పష్టం చేశారు.మొత్తం 25 మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని అన్నారు.మాచ్లు అన్ని విశాఖ వేదికగానే జరుగుతాయని చెప్పారు.వచ్చే సీజన్ లో మరిన్ని వేదికలలో మ్యాచులు నిర్వహిస్తామని వెల్లడించారు.స్టీల్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా,మైత్రి వంటి సంస్థలు ఈసారి ఫ్రాంచైజ్ లుగా ముందుకు రావడం ఏపీఎల్ కు శుభ పరిణామమని అన్నారు.

# స్వధార్ హోంలో యువతుల మిస్సింగ్ మిస్టరీ ?

(మొదటి పేజీ తరువాయి)

అదృశ్యమైనట్లు తెలుస్తుంది.నిర్వాహకుల సహకారం లేనిదే ఆ యువతులు అక్కడి నుంచి తప్పించుకునే అవకాశాలు లేవని మరోపక్క ప్రచారం జరుగుతుంది.అయితే దీనిపై నిర్వాహకుల మాత్రం వేరువేరు కథనాలు చెబుతున్నారు.ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదంటూ ఆ యువతులు ఇక్కడ సిబ్బంది కళ్ళు గప్పి తప్పించుకున్నారని చెబుతూ ఉండటం హాస్యాస్పదంగా ఉంది. ఇక్కడ ఉంటున్న యువతుల పూర్తి బాధ్యత నిర్వాహకులే చూసుకోవలసి ఉంది. వారిని పట్టించుకోకుండా వదిలేసి ఇప్పుడు వారు ఇక్కడినుంచి వెళ్ళిపోయారని చెబుతూ ఉండటం పలు విమర్శలకు తావిస్తుంది.అయితే ఈ హోమ్ లో యువతుల మిస్సింగ్ సర్వసాధారమన విషయం..అక్కడ సీసీ కెమెరాలు ఉన్న పేరుకే..గత తొమ్మిదేళ్ళల్లో ఇక్కడ నుంచి సుమారు 50 మంది యువతులు మిస్సింగ్ అయినట్లు పోలీస్ కేసులు నమోదయ్యాయి. ఆ హోమ్ నుంచి యువతులు పారిపోతున్నారా? లేక మరేదైనా జరుగుతుందా? అనేది సందేహంగా మారింది.చాలా సార్లు ఆ హోమ్ నిర్వాహకులు ఇక్కడ ఉన్న యువతులు తమ పై దాడి చేసి పారిపోయారని చెప్తూ పోలీసులకు ఫిర్యాదులు చేస్తుం డటం జరుగుతుంది. ఒక వేళా అలా జరిగితే యువతులు అక్కడి నుంచి పారిపోతున్నట్లుగా అక్కడ ఉన్న ఒక్క సీసీ కెమెరాలో కూడా రికార్డు కాకపోవడం విశేషం. విశాఖ పెందుర్తి స్వధార్ హోంలో లొనే ఈ మిస్సింగ్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్ లో వరుసగా కేసులు నమోదవుతున్నాయి.కానీ ఎటువంటి ప్రయోజనం లేదు.ఇక్కడి నుంచి తప్పించుకున్న వారి ఆచూకిని పోలీసులు తెలుసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారనే చెప్పవచ్చు.గత ఎనిమిది ఏళ్ల నుండి పోలీసు రికార్డుల ప్రకారం 50 మంది కి పైగా మాయమైనట్లు తెలుస్తుంది. గత ఏడాది నుండి ఈ ఏడాది వరకు ఎంత మంది మిస్సింగ్ అనేది మిస్టరీగా మిగిలిపోయింది. ఈ మిస్సింగ్ కేసుల పై కోకొల్లలుగా ఫిర్యాదులు వచ్చిన ఈ మిస్టరీ ఇంకా వీడలేదు.

### తాజాగా ఆరుగురు మిస్సింగ్..?

తాజాగా పెందుర్తి స్వదార్ హోమ్ నుంచి ఆరుగురు యువతులు పరారీ అయినట్లు తెలుస్తోంది. ఐటీపీ కేసుల్లో బాధితులుగా గుర్తించి హోంకు తరలించిన రక్షణ పొందే యువతులే ఇక్కడ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. అక్కడ ఆశ్రయం పొందుతున్న యువతులకు హోమ్ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తారు. ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తగా చూసుకుంటూ ఉంటారు.గతంలో సిపి వాట్సప్ ఫిర్యాదుతో బంగ్లాదేశ్ యువతిని రక్షించిన పోలీసులు ఆమెను కూడా కోర్టు ఆదేశాలతో స్వధార్ హోమ్ కి అప్పగించారు. ఆ సమయంలో బంగ్లాదేశ్ యువతితో పాటు మరో ఇద్దరు ఆ హోమ్ నుంచి మాయం కావడం కలకలం రేపింది.

### గతంలో కూడా అలాగే జరిగింది..

గతంలో కూడా ఇక్కడి నుంచి ఒకే సారి ముగ్గురు యువతులు హోమ్ నుంచి తప్పించుకున్నా ఘటన చోటుచేసుకుంది. నగరంలో పలు కేసుల్లో నిందితులు గా ఉంటూ వివిధ రాష్ట్రాలకు చెందిన యువతులు ఇక్కడ షెల్టర్ ఇస్తున్న న్యాయస్థానం ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. వీరికి సరైన భద్రత మాత్రం కరువైంది.ప్రభుత్వం ఇక్కడ ఉన్న యువతులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించిన సరే ఇక్కడ పని చేసే సిబ్బంది మాత్రం ఇక్కడ ఉండే వారికి కనీస వసతులు కల్పించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

### మహిళలకు భద్రత కరవు..!

వివిధ కేసులలో న్యాయస్థానం స్వయంగా మహిళలను అప్పజెప్తున్న ఇక్కడ వారికి భద్రత కరువవ్వడంతో పాటు వీరు మిస్సింగ్ అవుతున్న తీరుపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలు కేసులలో ఉన్న వారు ఈ హోమ్ నుంచి మిస్ అవుతున్న పోలీసులు చోద్యం చూస్తూ ఉండటం పై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పెరుగుతున్న పెండింగ్ కేసులు..!!

ఇక్కడ అదృశ్యమైన వారే సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతూ ఉంది. పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అవుతున్నాయి. పెండింగ్ కేసులు అంతకంతకు పెరుగుతున్నాయి. అసలు హోమ్ లో ఏం జరుగుతుంది అన్నది బయట ప్రపంచానికి స్పష్టంగా తెలియకపోవడంతో హోమ్ నిర్వహణపై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.. అక్కడ ఆశ్రయం పొందే యువతులను సరిగా పట్టించుకోకుండా వారి ఇష్టానుసారం వదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు వస్తున్నాయి. స్వయంగా న్యాయస్థానం వీరి కి బాధ్యతగా మహిళ లను అప్పగిస్తున్న భద్రత లేకపోవడంతో హోమ్ నిర్వాహకులు పై అనుమానం వ్యక్తం అవుతోంది.హోమ్ లో భద్రత కట్టుదిట్టం ఉండి,సరైన పర్యవేక్షణ ఉంటే హోమ్ నుంచి ఎవరు కూడా బయటికి వెళ్లే అవకాశం ఉండేది కాదన్నది పలువురు పేర్కొంటున్నారు.

### నిర్వాహకుల పై పలు అనుమానాలు..?

స్వధార్ హోమ్ నిర్వహణ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అక్కడ ఉండే వివిధ రాష్ట్రాలకు చెందిన యువతులకు సరైన భద్రత కల్పించకపోవడం పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత తొమ్మిదేళ్ళలో సుమారు 50 మంది యువతులు మిస్సింగ్ అవ్వడం సామాన్య విషయం కాదని మహిళా సంఘాలు,ప్రజా సంఘాల నేతలు అంటున్నారు. దీని వెనుక ఏదో మిస్టరీ దాగి ఉందనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సీసీ కెమెరాల ఉన్న యువతులు పారిపోయే దృశ్యాలు కనిపించవని అంటున్నారు. మిస్సింగ్ కేసుల పై స్థానిక పెందుర్తి పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ అలాగే నగర సిపి స్వధార్ హోమ్ లో వరుస మిస్సింగ్ కేసుల పైన అలాగే హోమ్ పైన దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నిర్మాణ కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన గంటా

**విశాఖపట్నం, జూలై 12, మేజర్ న్యూస్:** నగరంలోని నిర్మాణ కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని భీమునిపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ఎండాడలో ప్రారంభించారు. ఈ శిబిరాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్, ఎంకే వన్ మరియు గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ "నిర్మాణ రంగానికి బలంగా నిలిచే కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయం. శారీరకంగా కష్టపడే ఈ వర్గానికి ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరం. అందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి" అన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో విశాఖపట్నంలోని వివిధ నిర్మాణ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణ సేవలు, ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు, బీపీ, షుగర్, ఈఎన్టీ, కంటి, దంత పరీక్షలు నిర్వహించబడినట్లు జిమ్సర్ వైద్య నిపుణులు తెలిపారు. జీవనశైలి వ్యాధులు, వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలపై నిపుణులు మార్గదర్శనం చేశారు. శిబిరానికి హాజరైన ప్రతి కార్మికుడికి ఉచిత మందులు, ఫలహారాలు కూడా పంపిణీ చేశారు. క్రెడాయ్ కార్యనిర్వాహక సభ్యులు మాట్లాడుతూ "ఈ కార్యక్రమం మా సామాజిక బాధ్యతలో భాగంగా జరిగింది. పరిశ్రమ అభివృద్ధికి కార్మికుల కృషి మాధుర్యంగా నిలుస్తోంది. కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, వారి ఆరోగ్య రక్షణ కూడా మా బాధ్యత" అన్నారు. క్రెడాయ్ యువజన మరియు మహిళా విభాగాల



ప్రతినిధులు మాట్లాడుతూ "ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని వివరించారు. ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న నిర్మాణ కార్మికులు, అందించిన సేవలకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాస్టర్ ప్లాన్ వినతులు స్వీకరణ: ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, జూలై 12, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విశాఖపట్నం మాస్టర్ ప్లాన్-2041కు సంబంధించి సలహాలను, సూచనలను పరిగణలోనికి తీసుకొనేందుకు గాను ప్రజల నుంచి వినతులు ఈ నెల 16,17 తేదీల్లో స్వీకరించటం జరుగుతుందని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనం కె ఎస్ విశ్వనాధన్ తో కలిసి బుధవారం, గురువారాల్లో ఉదయం 11.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు 3వ అంతస్తు సమావేశ మందిరం నందు మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వి ఎం ఆర్ డి ఎ పరిధిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.




## మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబులు పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 12, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జనసేన పార్టీ రింగ్ రోడ్ కార్యాలయంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా మెప్మా రిసోర్స్ పర్సన్ లకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ మహిళల ఆర్థికంగా స్థిరపడేందుకు రిసోర్స్ అందరూ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి మహిళకు చేరే విధంగా కృషి చేయాలని, ముఖ్యంగా స్వయం ఉపాధి పనుల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడేందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని, ఈ కార్యక్రమాలలో భాగంగా డీజే లక్ష్మి అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని, డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు తీసుకున్న రుణాన్ని చిన్న చిన్న మిషనరీల ద్వారా వ్యాపారాలు చేసి ఆర్థికంగా బలోపేతం అవ్వాలని, భారత్ ప్రధానినరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సోలార్ సూర్య ఘర్ పథకంలో చేరాలని, ముందు ఆర్పీలు ఈ పథకంలో చేరి తద్వారా డ్వాక్రా గ్రూప్ సభ్యులందరిని సోలార్ సూర్య ఘర్ స్కీములో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. గ్రూపులోని ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ పాలసీలు పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి , రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ల సురేంద్ర , ఏపీ డివో సంతోష్ 80 వార్డు డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బివిఎన్కే జోగి నాయుడు, 80 డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ బుద్ధ శ్రీనివాసరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, దూలం గోపీనాథ్, మంగ ఈశ్వర్, చేబ్రోలు దుర్గాప్రసాద్, పోలారపు త్రినాథ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

## -హోం మంత్రి అనిత


### - సుపరిపాలనలో తొలి అడుగు
### - గడప గడపలో ఆత్మీయ పలకరింపులు



**నక్కపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామణి హెూం మంత్రి అనిత అన్నారు. అమలాపురం గ్రామంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ అడుగడుగున హారతులతో మంత్రిని ఆహ్వానించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూలతో స్వాగతం పలికారు. గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని హెూం మంత్రి దర్శించుకున్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించబోయే ఆర్ అండ్ బి కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. ప్రజలతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని, వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఫించను రూ.1000 పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ఒక్కసారే రూ.1000 పెంచిందని చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉన్నా, తల్లికి వందనం ఇచ్చామన్నారు. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు అందించాం అని గుర్తుచేశారు. అమలాపురం గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు తాము వేసినవేనని పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రజలను కోరుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఇల్లు లేని వారికి 3 సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. రైతులందరికీ న్యాయం చేస్తామని, ఎలాంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం అని మంత్రి అనిత అన్నారు. ఈ కార్యక్రమములో నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు,పాయకరవుపేట నియోజక వర్గ కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్, చించలపు పద్దు,ఎజర్ల వినోద్ రాజు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు,కురందాసు నూకరాజు,ఎరిపిల్లి అప్పలరాజు,గబ్బర్ సింగ్,జోగులుతాత,తడితరులు పోల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి కానుకల సమర్పించిన భక్తులు

**పరవాడ, జూలై 12, మేజర్‌న్యూస్:** ఈ బోనంగి ఫార్మాసిటీలో నెలకొన్న భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి వారికి వెండి పంచ పాత్రలు పరవాడ గ్రామానికి చెందిన రెడ్డి వెంకట సత్య సన్యాసినాయుడు,నళిని దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు మరియు కమిటీ చైర్మన్ కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ప్రత్యేక శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ తరఫున ధన్యవాదములు తెలిపారు.




# ఫైనాన్స్ పేరుతో రూ.15 కోట్ల పైగా ప్రజల సొమ్ము కాజేసి పరారైన వ్యక్తి



**పాయకరావుపేట, జూలై 12, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పెదిరెడ్డి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఫైనాన్స్ పేరుతో అమాయక ప్రజలకు అధిక వడ్డీ ఇస్తానని ఆశ చూపి సుమారు 15 నుంచి 30 కోట్ల రూపాయలు వసూలు చేసి పరారయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న బాధితులు శనివారం సత్యవరం గ్రామంలో ఏకమై ప్రాంసరీ నోట్లతో లబోదిబోమంటూ పత్రికా విలేకరుల ముందు తమ ఆవేదనను వెల్లబుచ్చారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పెదిరెడ్డి వెంకటేశ్వరరావు సుమారు 30 ఏళ్లగా ఫైనాన్స్ వ్యాపారం,తునిలో బంగారు షాప్ నడుపుతున్నట్లు తెలిపారు. నమ్మకంగా ఉండ టంతో తామంతా వడ్డీకి డబ్బులు ఇచ్చామని మొదట్లో వడ్డీలు సక్రమంగా ఇచ్చేవాడని క్రమేపి వడ్డీ డబ్బులు ఇవ్వటం మానేశాడని తెలిపారు. బాధితుల్లో ప్రతి నెల బంగారం షాపులో స్కీములు కట్టే వారు కూడా ఉన్నట్లు తెలిపారు. సుమారు 200 మంది బాధితులు ఉండగా అందులో ముఖ్యంగా ఆడవారు, పెన్షన్ తీసుకునే ముసలి వాళ్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ఈ విషయం పై రాష్ట్ర హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత స్పందించి తమకు అండగా నిలబడి న్యాయం చేయాలని బాధితులు కోరారు. అనంతరం తమను మోసం చేసి డబ్బులు కాజేసిన వ్యక్తి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి బాధితులు పైనమయ్యారు.

# వేసవికి ముందే త్రాగునీటి సమస్యలపై చర్యలు చేపట్టాలి

## ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, జూలై 12 మేజర్‌న్యూస్:** వేసవి కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామాలలో త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన ఆర్‌డబ్ల్యూఎస్, అనకాపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ. రామస్వామి, డిప్యూటీ ఇంజినీర్ ఎం. జయరామ్‌తో పాటు నాలుగు మండలాలకు చెందిన ఏ ఈ లు అధికారులతో. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాల్లోని ప్రతి గ్రామంలో త్రాగునీటి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించాలని, తక్షణమే సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి ప్రాధాన్యతననుసరించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తక్షణ చర్యల ద్వారా వేసవి నాటికి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చేయడమే



లక్ష్యంగా ప్రభుత్వం నుండి అవసరమైన నిధులను తీసుకురావడానికి జిల్లా కలెక్టర్‌తో సంప్రదింపులు చేస్తామని తెలిపారు. నీటి నిల్వలు తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. సమీక్షలో పాల్గొన్న అధికారులు ప్రతి గ్రామ స్థాయిలో నివేదికలు తయారు చేసి తక్షణమే చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు మండలాల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## గూడుపువలసలో నీమాస్త్రంపై రైతులకు అవగాహన



**బాడంగి, జూలై 12, మేజర్ న్యూస్:** మండలంలోని గూడుపువలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం రైతులు కె. విశ్వనాథరాజు, కె. తిరుపతి రాజు, లింగరాజు, సత్యవతి లు తో కలిసి వరి నారుమడుల కొరకు అవసరమైన నీమాస్త్రం తయారీ, పలు పత్ర ద్రావణాల తయారీ ప్రక్రియను ప్రాక్టికల్ రూపంలో తయారుచేసి మిగిలిన రైతులకు వివరించారు.ఆరు రకాల ఆకులు, ఆవు మూత్రం, పేడతో కూడిన మిశ్రమాన్ని డ్రమ్ములో మూడు రోజులు మురగబెట్టి అనంతరం నీమాస్త్రం తయారవుతుందని అనంతరం దీనిని వరి నారుమడులపై పిచికారీ చేయాలని రైతులు కు ఎల్ టు తెలిపారు దీనివలనరసం పీల్చే పురుగులు, ఇతర సూక్ష్మ పురుగుల నివారణ,పురుగుల గుడ్ల ఉత్పత్తి నిరోధం,నీటి ఎద్దడిని తట్టుకునే సామర్థ్యం,పంట ఆరోగ్యంగా, ఏపుగా పెరుగుతుంది,ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు గ్రామ రైతులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ట్రైయిన్ ఐసిఆర్పిఎస్ సభ్యులు బాలరాజు, విశ్వనాథరాజు తదితరులు హాజరయ్యారు.

## డ్రోన్ సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ రైడ్స్ నిర్వహించిన పోలీసులు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, జూలై 12, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా జామి పోలీసు స్టేషను పరిధిలోని భీమసింగి, పెద మానపురం పోలీసు స్టేషన్ లోని మానాపురం సంత శివారు ప్రాంతాల్లో జూలై 11న ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న 7గురిని అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించేందుకు గత కొన్ని మాసాలుగా డ్రోన్స్ ను వినియోగిస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా జూలై 11న సాయంత్రం జామి మండలం భీమసింగి శివార్లలోని లే-అవుట్ లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్తో నిఘా ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్స్ ప్రయోగించి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులను నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మానాపురం సంత వద్ద కూడా డ్రోన్స్ సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ కు పాల్పడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వారిపై మూడు కేసులను నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. నేర నియంత్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్స్ ను వినియోగించాలని, శివారు ప్రాంతాలపై నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.




## తాడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రామ్ మాలిక్ నాయుడు.!



**మెరకముడిదాం, జూలై 12, మేజర్ న్యూస్ :** కీర్తిశేషులు దివంగత తాడ్డి. అచ్చం నాయుడు భార్య గర్భాం1మాజీ మండల ప్రాదేశిక సభ్యురాలు తాడ్డి. దమయంతి ఇటీవల అనారోగ్య కారణంగా స్వర్గస్తులైనారు. ఈమె స్వర్గీయ మాజీ శాసనసభ్యులు, మాజీ సమితి ప్రెసిడెంట్ స్వర్గీయ తాడ్డి. రామారావు గారి పెద్ద కోడలు. ఈమె ఎంపీటీసీ సభ్యులుగా గర్భాం మేజర్ పంచాయతీకి సేవలందించారు. ఈమె మరణ వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మాలిక్ నాయుడు శనివారం ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. భవిష్యత్తులో తమకు ఏ సహాయం కావాలన్నా సహాయ సహకారాలు అందిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ ఓదార్పు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తాడ్డి. సన్యాసినాయుడు, కోట్ల మోతిలాల్ నాయుడు, బైరిపురం ఏఎంసి అధ్యక్షులు తాడ్డి. చంద్రశేఖర్, మండల టిడిపి నాయకుడు తాడి శ్రీధర్ రావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కెంగువ. ధనంజయ, పులుగుమ్మి సర్పంచ్ తలచుట్ల. ఈశ్వరరావు మాజీ సర్పంచ్ మండల రమణ మోహనరావు మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య నైపుణ్యాలతో దేశాభివృద్ధి

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు



**విజయనగరం కలెక్టరేట్ , జూలై 12, మేజర్ న్యూస్:** ఉన్నత విద్య ,నైపుణ్యాలు దేశాభివృద్ధి కి తోడ్పడతాయని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి మార్గాలనూ నేర్పుతున్న సెంచూరియన్ విశ్వ విద్యాలయం భవిష్యత్ లో ఎంతో మందికి ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఆయన ఆకాంక్షించారు. విశ్వ విద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ జి ఎస్ ఎన్ రాజు ఆహ్వానం మేరకు శనివారం విశ్వ విద్యాలయాన్ని డాక్టర్ డివిజి శంకరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను పరిశీలించడంతో పాటు అక్కడి విశేషాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగంతో పాటు మెకానికల్, వైద్య తదితర విభాగాలలో విశ్వ విద్యాలయం అందిస్తున్న విద్యావకాశాలను ఛాన్సలర్ డాక్టర్ జి ఎస్ ఎన్ రాజు వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా మహిళలు కుట్టుపని నేర్చుకుని ఆదాయ మార్గాలను పెంచుకోవడాన్ని డాక్టర్ డివిజి శంకరరావు ఈ సందర్భంగా అభినందించారు. విశ్వ విద్యాలయ గ్రంథాలయాన్ని పరిశీలించారు.

## లక్ష్మీపురం పంచాయతీలో నిధుల లేమి.. తరుచూ అధికారుల సందర్శనలు ఎందుకు?: గౌరు



**బాడంగి, జూలై 12, మేజర్ న్యూస్:** మండలంలోని ఏకైక ఎస్టీ గ్రామపంచాయతీ అయినా లక్ష్మీ పురం పంచాయతీ నిధుల లేమితో అభివృద్ధి పనులు నిలిచిపోయిన పరిస్థితిలో ఉంది. గ్రామ అభివృద్ధికి నిధులేం ఇవ్వకపోయినా రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి అధికారులు, సుమారు పది బృందాలు ఈ ఏడాది గ్రామాన్ని సందర్శించి తిరిగి వెళ్లిపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ఆరోపించారు శనివారం ఆయన స్వగ్రామం ఎరుకులపాకుల గ్రామంలో ఓ సందర్భంలో మాట్లాడుతూ ప్రతి సారి పంచాయతీలో నిధుల లేమి స్పష్టంగా ఉన్నా అధికారుల బృందాలు గ్రామాన్ని సందర్శించేవి కానీ అభివృద్ధికి అనుకూల చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ఆయన విమర్శించారుబాడంగి మండలంలో 25 పంచాయతీలు ఉన్నా, మా లక్ష్మీపురం (ఎస్.టి.) పంచాయతీని మాత్రమే ఎందుకు ఎన్నుకుంటున్నారు? గ్రామాన్ని ప్రదర్శన కేంద్రంలా వాడుతుంటారు కానీ నిధులు మాత్రం మంజూరు కావడం లేదు," అని వారు విమర్శించారు. అయినప్పటికీ, తనతోపాటు గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి, తమ వ్యక్తిగత నిధులతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకెళ్తున్నాం అని చెప్పారు ఈ నేపథ్యంలో, ఇంచుమించుగావిజయనగరం జిల్లాకు వచ్చే ప్రతి అధికార బృందం లక్ష్మీపురం పంచాయతీని మొదటిగా ఎందుకు ఎంచుకుంటోంది?, అనే విషయంపై సన్నివేశం స్పష్టత అవసరం ఉందని వారు దీనిని తమకు తెలియపరచాలని ఆయన డిమాండ్ చేసారు న్యాయమైన నిధులు అందకుండా, అభివృద్ధి పనులు పట్టాలెక్కకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే బేబీ నాయన, పంచాయతీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్, పీ ఆర్ కమిషనర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామం అభివృద్ధి కోసం కేవలం సందర్శనలకే పరిమితం కాకుండా, సమగ్ర నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలి అని ప్రజా ప్రతినిధులతో పాటుగ్రామస్థులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు

## గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు



**బాడంగి, జులై 11, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు వివరించారు శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎరుకులపాకలు లక్ష్మీపురం గ్రామాల్లో ఎంపీటీసీ పాలవలస గౌరు సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో,బాడంగి గ్రామంలో సర్పంచ్ కండి రమేష్ ఆధ్వర్యంలోన, అచ్చయ్య పేట గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం ఆధ్వర్యంలో, వీర సాగరం గ్రామంలో ఎల్ ఈశ్వరరావు ఆధ్వర్యంలోతదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బేబీ నాయన బుడా చైర్మన్, మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మునాయుడు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసిఇంటింటికి వెళ్లి ఏ ఏ పథకాలు అందుతున్నాయో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని, అలాగే తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13 వేల రూపాయలు తల్లుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం గురించి కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు జోడించి రైతులకు అన్నదాత సుఖీభవ పథకం త్వరలో అందజేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు అని ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం అమలు చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సు పరిపాలనల తో అభివృద్ధి చేయుటకు ముందుకు వెళ్తున్నారని తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు




## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి..
### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని 11వ వార్డు పరిధిలోని లచ్చుమన్నపేట ఒకటి,రెండు వీధులు, తమ్మయ్యపేట వీధుల్లో శనివారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. 11వ వార్డ్ పరిధిలో లచ్చుమన్నపేట 1,2 వీధుల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం, సంవత్సర కాలంలో చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజానురంజిక పాలన కొనసాగుతుందని, రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ఎమ్మెల్యే అన్నారు. వీధుల్లో పారిశుధ్యం పై ఈవో తో మాట్లాడి పారిశుధ్యాని మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారులకు ఫోన్లో తెలియజేసి పరిష్కరించాలని శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి , ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిన సతీష్, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు ఎమ్మెల్యేకు వీధిలో చేపట్టిన అభివృద్ధి పనులను,ప్రతిఇంట జరిగిన సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. నియోజకవర్గ యువ నాయకురాలు, సమన్వయ కర్త బగ్గు అర్చన , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, గొద్దు చిట్టిబాబు, జామి వెంకట్రావు, సరిపల్లి మధు, తాళ భక్తుల గోవిందరావు, బోయిన నరసింహమూర్తి, కింజరాపు రామారావు, సరిపల్లి మధు, పట్టణ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మత్సకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది
### - శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూలై 12, మేజర్‌న్యూస్:** మత్సకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. నగర పరిధి మత్స్యశాఖ ఆఫీసులో మత్సకారులకు, సబ్సిడితో లభించిన బోటు ఇంజన్ పరికరాలను ఎమ్మెల్యే గొండు. శంకర్ అందించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని, ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి అని, అహర్నిశలు ప్రజల కోసం ఆలోచిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, విద్యా విభాగం, ప్రజారోగ్యం, అన్ని కులస్తులకు అండగా ఉంటున్న ప్రభుత్వమన్నారు. ఈ రోజు మత్యకారుల మొఖంలో చిరునవ్వుని చూశానని, ఒక ఎమ్మెల్యేగా ఇంత కన్న సంతోషం ఏముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ శిర రమణయ్య,టీడీపీ నాయకులు, రూరల్ టీడీపీ అధ్యక్ష బృందం, మత్స్యకార నాయకులు ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాను టీడీపీ మోసగిస్తోంది!

### - పార్టీ మార్పు అన్నది జరగని పని
### - నిరాధార కథనాలను నమ్మవద్దు
### మాజీ రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు




**శ్రీకాకుళం, జూలై 12, మేజర్‌న్యూస్:** అత్యంత వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాను టీడీపీ ఎప్పటికప్పుడు మోసం చేస్తూనే ఉందని, ఈ ప్రాంత అభివృద్ధిపై అస్సలు దృష్టి సారించిన సందర్భం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదని మాజీ రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు ఆవేదన చెందారు. స్థానిక వైఎస్సార్ కార్యాలయంలో (టౌన్ హాల్) జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలం పాలనలో కనీసం వెయ్యి కోట్లు కూడా ఈ ప్రాంతం అభివృద్ధికి కేటాయించలేకపోయారు. ఆయనకు ఈ జిల్లా అభివృద్ధి పట్టడం లేదు. మీరంతా కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అంటున్నారు. కానీ ఇది కూటమి ప్రభుత్వం కాదు టీడీపీ ప్రభుత్వం అని మాత్రమే వ్యవహరించాలి. పవన్ కల్యాణ్ గొంతు విప్పి మాట్లాడలేకపోతున్నారు. బీజేపీ అయితే ఎన్నికలకు ముందే చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోతో మాకేంటి సంబంధం అని సభాముఖంగానే వాళ్ల నాయకులు సైడ్ అయిపోయారు. అంటే ఇది టీడీపీ ప్రభుత్వం. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాల్సింది ఎవరు ? అసలు మాట్లాడాల్సింది ఎవరు ? మీరు.. మీరు అంటే కార్యకర్తలు. సోషల్ మీడియాను కేంద్రంగా చేసుకుని దాన్నొక ఆయుధంగా చేసుకుని మీరంతా పనిచేయాలి. ముఖ్యంగా గుడ్ మార్నింగులు, గుడ్నైట్ లు చెప్పడం కాదు పార్టీ విధివిధానాలు, అలానే టీడీపీ పాలన సంబంధ వైఫ్యలాలు వీటి గురించి ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి. చాలా మంది వీటిపై ఇంకా దృష్టి సారించడం లేదు. పాలన పరంగా ఆ రోజు నుంచి ఈరోజు వరకూ ఏడు దశాబ్దాలకు పైగా పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతం అన్యాయానికి గురి అవుతూనే ఉంది. మన దాహార్తి తీర్చే మన పంటలకు నీళ్లిచ్చే వంశధార ప్రాజెక్టు పూర్తికే యాభై ఏళ్లు పట్టిందంటే మీరంతా అర్థం చేసుకోవాలి. పాలకులకు మన ప్రాంతం అంటే ఎంతటి ప్రేమో అన్నది. అలానే ఆ రోజు కానీ ఈరోజు కానీ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పూర్తి దృష్టి సారించి ఆఫ్ షోర్, తోటపల్లి, నారాయణపురం వంటి ప్రధాన ప్రాజెక్టులకు నిధులు ఇచ్చింది వైఎస్సార్, జగన్మోహన్ రెడ్డి. వీళ్లిద్దరే ఈ ప్రాంతం కోసం నిధులు కేటాయించారు. ముఖ్యంగా మన పాలకులకు ఈ ప్రాంతంపై పట్టింపు లేదు అనేందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. నేను వ్యక్తిగత విమర్శలు చేయను విధాన సంబంధం అయిన విమర్శలు మాత్రమే చేస్తాను. పార్టీ ఆదేశిస్తే పార్లమెంట్ కు పోటీ చేస్తా. లేదా నా బదులు మరొకరికి నాయకత్వం ఇస్తే వారికి మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తూ పనిచేస్తా. నేను పార్టీ మారుతానని ఇప్పటికే పలు వార్తలు వచ్చాయి. కానీ అవన్నీ నిజం కావు. నా సైన్యాన్ని వదిలి వాళ్లతో మాట్లాడకుండా రాజకీయ రంగంలో యుద్ధం ఎలా చేయగలను. మీరంతా ఒక్కసారి ఆలోచించాలి. మీరు ప్రభుత్వానికి బాకాలు ఊదే పత్రికలను చదవవద్దు. నిరాధార కథనాలు నమ్మవద్దు. వాటి కారణంగా నిజానిజాలు తెలియవు. ఇవాళ ఒక్కో పత్రిక వెనుక ఒక్కో యాజమాన్యం ఉంది. వాళ్ల ఆలోచనలకు అనుగుణంగానే అవి నడుస్తున్నాయి. ఆవిధంగా కాకుండా నిజానిజాలు తెలుసుకుని, నిర్ధారించుకుని ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు కృషి చేయండి. నేను రాలేదు నేను రాలేదు అని అనడం కాదు. నేను తప్పక వస్తాను. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేయడం అన్నది ఎంతో ముఖ్యం. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమంలో 1000 మందిని భాగం చేస్తే, ఎన్నికల నాటికి లక్ష మంది అవుతారు. ఆ రోజు సచివాలయ వ్యవస్థలో నిష్పక్షపాతంగా పోస్టింగులు ఇచ్చాం. కానీ ఇవాళ బదిలీల పేరిట ముడుపులు చెల్లిస్తే కానీ పని కావడం లేదు. ఆ రోజు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సచివాలయంలో ఉద్యోగ అవకాశం ఇచ్చాం. రాజకీయ అవినీతికి తావులేకుండా ఆ రోజు పనిచేశాం. కానీ ఇప్పుడు డబ్బులు చెల్లిస్తే కానీ బదిలీలు కావడం లేదు. డబ్బులు చెల్లించి పోస్టులు వేయించుకుంటున్న వైనం వెలుగు చూస్తోంది. ఎన్నికల ముందే చెప్పం వలంటీర్లు ఎవ్వరైనా టీడీపీకి ఓటు వేస్తే బోడి గుండు మిగులుతుంది అని..ఇవాళ అదే జరిగింది. ప్రజలను నిలువునా మోసం చేసిన ఈ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. జగన్ మరింత బలపడితే ఈ కూటమిలో ఉన్న నాయకులు రేపటి వేళ మనతో కలిసి వస్తారు. మీరంతా కలిసి పనిచేయండి. గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి. ఆ రోజు టీడీపీ విడుదల చేసిన మ్యానిఫెస్టో ఏంటి అన్నది క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే తెలిసిపోతుంది. కనుక ఇందుకు అనుగుణంగా పనులు అవుతున్నాయా ? లేదా ? అన్నది గుర్తించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లండి. మీరు ఎంతమందిని చైతన్యవంతులను చేశారు.. క్షేత్ర స్థాయిలో పార్టీకి ఉన్న పట్టు ఎంత అన్నవి నివేదిక రూపంలో పార్టీకి అందజేయండి. అని మాజీ మంత్రి ధర్మాన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, వైఎస్ఆర్సిపి పార్లమెంటరీ పరిశీలకులు కుంభ రవిబాబు, ఎమ్మెల్సీ నర్త రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మెంటాడ పద్మావతి, గేదెల పురుషోత్తం, యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, కార్యక్రమం అధ్యక్షులు చిట్టి జనార్దన్ రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు సాదు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

### : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
### - ప్రజాదర్బాల్లో వినతులు వెల్లువ



**కోటబొమ్మాళి, జూలై 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించగా, టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు, చెరువుల్లో పూడికలతీత తదితర పనులు చేయించాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# జగదాంబ వద్ద స్వాతి షాపింగ్ మాల్ ప్రారంభం

- స్థానిక ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్
- విశాఖ నగరం మరింత అభివృద్ధి తో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న ఎమ్మెల్యే
- కార్యక్రమంలో గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్, ఇతర ప్రముఖులు



**విశాఖపట్నం, జూలై 12, మేజర్‌న్యూస్:** ఈరోజు జగదాంబ జంక్షన్ వద్ద స్వాతి షాపింగ్ మాల్ ను జనసేన పార్టీ విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు, సౌత్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి వస్త్ర దుకాణాలు ద్వారా విశాఖ నగరం మరింత అభివృద్ధి తో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమం లో గౌరవ నగర మేయర్ శ్రీ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ శ్రీ దల్లి గోవింద రెడ్డి, బీజేపీ నగర అధ్యక్షులు శ్రీ పరశురామ రాజు, కార్పొరేటర్ శ్రీమతి అప్పల రత్నం, మాసిపోగు రాజు, జీకే, యజ్ఞశ్రీ, రాజు, సతీష్ , శ్రీధర్ , గణేష్ గారు, కూటమి నాయకులు, ఇతర ప్రముఖులు, నిర్వాహకులు పాల్గొన్నారు..



## పిల్లలలో నైపుణ్యతను పెంపొందించడమే లక్ష్యం

- సంస్థ వ్యవస్థాపకులు దినేష్ విక్టర్



**ఆరిలోవ, జులై 12, మేజర్‌న్యూస్:** సోషియబుల్ అకాడమీ అనేది ఒక అంతర్జాతీయ సంస్థ, ఇది 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల చిన్న పిల్లలతో పని చేస్తుంది. 2003లో ప్రారంభమైన ఈ సంస్థ భారతదేశం అంతటా 385 నగరాల్లో ఉంది. 11 దేశాలకు విస్తరించింది. గత 22 సంవత్సరాలలో సోషియబుల్ అబాకస్ 10 లక్షలకు పైగా పిల్లలకు వీరిలో ఎక్కువ మంది మహిళలు ఈ కార్యక్రమాలను వారం తర్వాత వారం అందిస్తారు. ఈ సంస్థ వ్యవస్థాపకులు, ఐఐటీ ముంబై, ఐఐఎం అహ్మదాబాద్ గ్రాడ్యుయేట్ శ్రీ దినేష్ విక్టర్ శనివారం గాదిరాజు ప్యాలెస్లో లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పిల్లలలో ఏకాగ్రత, దృశ్య జ్ఞాపకశక్తి, అంకగణిత నైపుణ్యాలు, శ్రవణ నైషణ్యాలు వంటి క్లిష్టమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది. ఇది వారు విద్యా రంగంలో మెదుగైన పనితీరు కనబరచడానికి సహాయపడుతుంది. వారిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 13 న గాదిరాజు ప్యాలెస్ కన్వెన్షన్ హాలులో సిప్ అబాకస్ కార్యక్రమం ప్రారంభించబడుతుందని అన్నారు. రాబోయే నెలల్లో వైజాగ్ పరిసర జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఫ్రాంచైజ్ లుగా భాగస్వామ్యం అవ్వాలని కోరారు. మరిన్ని వివరాల కోసం మీరు 79976 42982 నంబర్లో సంప్రదించవచ్చు లేదా %షుషు.ంఙజూఋఝఎబం.ఱశీఎ%కు లాగిన్ అవ్వవచ్చు అని తెలిపారు.

## సోలార్ రూఫ్ టాప్‌తో విద్యుత్ బిల్లును తగ్గించుకోండి



**గాజువాక, జూలై 12, మేజర్‌న్యూస్:** సోలార్ వల్ల విద్యుత్ బిల్లు తగ్గుతోందని ఏ.పి.ఈ పి డి.సి.ఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె. నాయుడు గృహ యజమానులకు సూచించారు .గాజువాక జోన్ 72 వ వార్డు పరిధి లోని శ్రీనగర్ లో సోలార్ రూ ఫ్ టాప్ పై శనివారం గృహ యజమానులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఈ ఈ బి కె.నాయుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ రూ ఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా ఇంటి పై కప్పు పై సోలార్ బిగించుకుంటే బ్యాంకుల ద్వారా రాయితీ లభిస్తుందని అన్నారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు లభిస్తాయని తెలిపారు. 72 వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 71 వ వార్డు కార్పొరేటర్ రాజానా రామారావు , మాజీ కౌన్సిలర్ పప్పు రాజారావు , ఏ.ఈ. డి. చంద్ర శేఖర్, జె.ఈ ఎస్.సత్యనారాయణ , సీపీఐ జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్ , వార్డు ప్రతినిధులు జె. వీరయ్య , ఎస్.వి.కె పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త



**భీమునిపట్నం, జూలై 12, మేజర్‌న్యూస్:** భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే అన్నదాన కార్యక్రమం ఈ సంవత్సరం అక్టోబర్ 22 తేదీ నుంచి డిసెంబర్ 5 తేదీ వరుకు జరుగుతుందని భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షుడు కొమ్మినేని ఎర్రునాయుడు తెలిపారు. అయ్యప్ప భక్తులందరూ ఈ మహానారాయణ పాల్గొనాలని కోరారు.

## అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్




**భీమునిపట్నం, జూలై 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ . భీమిలి ప్రాజెక్టు కార్యకర్తల సమావేశం తగరపువలస లో ఏఐటియుసి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారని వేతనాలు పెంచాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయకుండా దాటవేత ధోరణితో వ్యవహరిస్తుందని మరోపక్క అంగనవాడి టీచర్ల పైన రకరకాల యాప్ లు పేరుతో రోజు రోజుకి పని భారాన్ని పెంచుతున్నారని దానివల్ల అంగన్వాడీ టీచర్ల పైన మానసిక ఒత్తిడి పెరిగి తీవ్ర అనారోగ్యానికి గురివుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫోన్లు నెట్ పని చేయకపోవడం ఫోన్లు సహకరించకపోవడం వల్ల ఇది విధిలు నిర్వహణలో చాలా ఆటంకాలు ఎదురవుతున్నాయని ఎఫ్ ఆర్ ఎస్ సిస్టం వల్ల అంగన్వాడి సెంట్రల్ కి వచ్చేటువంటి లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గత 42 రోజులు జరిగిన సమ్మెలో అనేక డిమాండ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వా%శీ% సమస్యలన్నీ పక్కనపెట్టి కేవలం గ్రా డ్యూటీ ప్రకటించి చేతులు దులుపుకుంది అనేక సంవత్సరాలగా పరిష్కారానికి నోచుకోని మినీ సెంట్రర్ లును నేడు మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ ఈరోజు ప్రభుత్వం నిర్ణయించింది అంటే అంగన్వాడీల ఐక్య ఉద్యమం ద్వారా మాత్రమే సాధించుకున్నామని విషయాన్ని గుర్తించాలని కోరారు. అంగన్వాడీలందరినీ ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించి వేతనాలు పెంచాలన్న పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు సాధించాలంటే ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భీమిలి డివిజన్ ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వరరావు. భీమిలి ప్రాజెక్ట్ అంగన్వాడి యూనియన్ నాయకులు పొట్నూరు సీత. లక్ష్మీపార్వతి . విజయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ,జెసిబి సీజ్

**పద్మనాభం, జులై 12, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలో గల రౌతుల పాలెం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో దాడి చేసి లారీని, జెసిబి ని స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక సి ఐ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఈ విషయమై తదుపరి చర్య నిమిత్తము స్థానిక తహసీల్దార్ కె ఆనందరావుకు నివేదిక సమర్పించినట్లు ఆయన తెలిపారు.



(మొదటి పేజీ తరువాయి)

# కాపులుప్పాడ బయోమైనింగ్

వ్యర్థ పదార్థాలు నిలువచేసే బయో మైనింగ్ చేయు ప్రదేశాన్ని కలియతిరిగి అక్కడ ఉన్న ల్యాబ్ లో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. జులై 11వ తేదీకి 5 ఎకరాలలో 2.01 లక్షల మెట్రిక్ టన్నులు లెగసి వేస్ట్ ను బయో మైనింగ్ చేయాలని స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నిర్ణయించగా ఇప్పటికి జరిగిన 1.63 లక్షల మెట్రిక్ టన్నులు బయో మైనింగ్ ప్రక్రియ ఆలస్యంపై ఆరా తీస్తూ త్వరితగతిన సక్రమంగా బయోమైనింగ్ ప్రక్రియ జరపాలని జిగ్మా సంస్థ నిర్వాహకులకు చైర్మన్ ఆదేశించారు. బయో మైనింగ్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించి ఒక నందనవనంగా పర్యాటక ప్రాంతంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ను తీర్చిదిద్దడం జరుగుతుందని , ఏ రోజు ఉత్పత్తి అయ్యే చెత్తను ఆ రోజే ప్రాసెస్ అయ్యే విధానాన్ని తీసుకొస్తామని,డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని చైర్మన్ తెలిపారు. ఆ దిశగా బయోమైనింగ్, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల పని నాణ్యతలో సూక్ష్మ పరిశీలన ఆన్లైన్ ద్వారా జరుపుతున్నామన్నారు. త్వరలోనే డ్రోన్ల ద్వారా సర్వే కూడా చేపట్టి ఈ ప్లాంట్లను మరింత అభివృద్ధి దిశగా చర్యలు చేపడతామన్నారు. భయమైనింగ్ ఈ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించడంలో జీవీఎంసీ కమిషనర్ సృజనాత్మకతతో ప్రత్యేకంగా పైలెట్ ప్రాజెక్టును నిర్వహిస్తారని అన్నారు. అనంతరం జిందాల్ ప్లాంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ 15 మెగా వాట్ ల నుండి 20 మెగావాట్ల వరకు విద్యుత్తు తయారీకి కెపాసిటీని కూడా పెంచాలని వారికి ఆదేశించారు . విశాఖ నగరంలో రోజు వస్తున్న 1200 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి నుండి విద్యుత్ తయారీ అద్భుతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు, గాలిలో నాణ్యతను పెంపొందించేందుకు చెత్త తరలింపు ప్రక్రియకు సంబంధించి చెత్త తరలింపుకు ప్రత్యేకంగా 95 విద్యుత్ వాహనాలను అందిస్తామని, మొబైల్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృద్ధి దిశగా అవసరమగు కాంట్రాక్టర్స్ కాంట్రాక్టర్స్ కంపాక్టర్ లను కూడా జీవీఎంసీకి అందిస్తామన్నారు.

**స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో ఆంధ్ర రాష్ట్రానికి 5 అవార్డులు:** విశాఖపట్నం జీవీఎంసీ కి స్పెషల్ కేటగిరి మినిస్ట్రీయల్ అవార్డు ,రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రస్థాయి మినిస్టియల్ అవార్డు, విజయవాడ, గుంటూరు, తిరుపతి లకు సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డులు . స్వచ్ఛభారత్ ధ్యేయంగా స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమం చేపట్టి , ప్రతి నెల 3 వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు రాష్ట్రమంతటా నిర్వహిస్తూ భారత ప్రధాని ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కు ఒక బ్రాండ్ అంబాసిడర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచి ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర దిశగా అభివృద్ధి పరుస్తున్నారని, దాని ఫలితంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో ఆంధ్ర రాష్ట్రానికి జాతీయస్థాయిలో 5 అవార్డులు దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం అని చైర్మన్ అన్నారు. సుందరీకరణకు ఆదర్శనగరంగా నిత్యం పరిశుభ్రతతో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 జాతీయ స్థాయిలో ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియల్ అవార్డు దక్కడం అభినందనీయమని, అన్ని నగరాలకు స్ఫూర్తిదాయకమని, అను నిత్యం స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్న విశాఖ నగర ప్రజల భాగస్వామ్యంతోనే జీవీఎంసీకి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి ప్రత్యేక కేటగిరీలో జాతీయస్థాయి మినిస్టీరియల్ అవార్డు లభించిందని, విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తూ, జీవీఎంసీ కమిషనర్ కు, యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలను ఈ సందర్భంగా చైర్మన్ తెలియజేశారు. రాష్ట్రస్థాయి కేటగిరీలో మినిస్ట్రీయల్ అవార్డు రాజమండ్రి కి దక్కినందుకుగాను అప్పటి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అయిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గకు అభినందనలు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో జాతీయస్థాయిలో విశాఖ నగరం ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ కు చైర్మన్ సూచించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరానికి జాతీయస్థాయి ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియ అవార్డు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కు రాష్ట్రస్థాయి లో మినిస్టీరియల్ అవార్డులు రావడం ఆనందదాయకంగా ఉందని, విశాఖ నగరానికి ప్రథమ స్థానం సాధించడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని కమిషనర్ అన్నారు. విశాఖ నగరానికి జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణకు సంబంధించి ప్రత్యేక కేటగిరీలో మినిస్టీరియల్ అవార్డు లభించడం ఆనందదాయకమని, ఈ పురస్కారానికి సహకరించిన విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను కమిషనర్ తెలిపారు. కాపులుప్పాడ డంపింగ్ యార్డులో 3 ఫేజెస్ పూర్తి చేసుకోగా 4 వ ఫేస్ లో బయోమైనింగ్ జరిపిన ప్రాంతంలో కూడా పచ్చదనాన్ని పెంపొందించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఒక పైలెట్ ప్రాజెక్టును రూపొందిస్తామన్నారు. ఇప్పటికే 80 నుండి 90% వరకు నిత్యం ఇంటింటి నుండి వ్యర్థ సేకరణ జరుపుతున్నామని ,ఇది శత శాతం జరిపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కాపులప్పాడ డంపింగ్ యార్డ్ లో గల బయో మైనింగ్ జిందాల్ పవర్ ప్లాంట్ ల ప్రక్రియలను పనితీరును తరచుగా పరిశీలిస్తూ అభివృద్ధి పరంగా చర్యలు చేపట్టాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గారు సూచించారని, ఆ మేరకు విశాఖ నగరాన్ని నిత్య పరిశుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ,పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, జిగ్మా సంస్థ, జిందాల్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ స్టయిల్లో కైలాసగిరి

చేపట్టి పర్యాటకులను మరింత ఆకర్షితులను చేసేందుకు కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. ఇప్పటికే ఉన్న రోప్ వే స్థానంలో సరికొత్త రోప్ వే ని నిర్మించేందుకు డీపీఆర్‌ను సిద్ధం చేసింది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్ ను ఆదర్శంగా తీసుకుని విశాఖ తీరంలో కూడా సరికొత్తగా ఈస్ట్ కోస్ట్ హ్యాబిటాట్ సెంటర్‌గా రూపొందించనున్నారు. వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాలిటి అరేనా పేరుతో మరో ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రస్తుతం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) పద్ధతిలో బిడ్డింగ్‌కు వీఎంఆర్‌డీఏ అధికారులు అందుబాటులో ఉంచారు. పర్యాటకముగా ప్రసిద్ధి చెందిన కైలాసగిరి హిల్ గత కొన్ని దశాబ్దాలుగా విశాఖలో ఒక ముఖ్యమైన ఆకర్షణీయంగా నిలిచి ఉంది. ఇప్పుడు ప్రపంచంలోని ప్రముఖ పర్యాటక గమ్యస్థానం మాదిరిగానే, కైలాసగిరిలో కూడా పూర్తిగా కొత్త ఆకర్షణలు, సదుపాయాలతో పునరుత్తేజం కల్పించే దిశగా రూపు దిద్దుకోనుంది.

### కొత్త రోప్ వే...పర్యాటకులు మనస్సులు దోచే...!

సుధీర్ఘ కాలంగా ఉన్న రోప్ వే పాతబడిరది. వీఎంఆర్డీఏ ఇప్పుడు సరికొత్త రోప్ వే ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించింది. ఈ నూతన నిర్మాణం ద్వారా కొండల దృశ్యాన్ని మూడు కోణాల్లో చూసే విధంగా దాదాపుగా 1.5 కిలోమీటర్ల పొడవైన ప్రయాణం అందించనుంది. ఈ కొత్త రోప్ వే ప్రాజెక్ట్ కారణంగా కైలాసగిరి హిల్ టాప్ మీదకు వాహనాలతో పని లేకుండా చేరుకునేలా డిజైన్ చేశారు. అలాగే కొండపై పార్కింగ్ స్థల సమస్య కూడా రాకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఈ సరికొత్త రోప్ వే సాంకేతికత, అధునాతన భద్రతా సదుపాయాలతో అమర్చబడి సందర్శకులకు మరింత భద్రమైన, సౌకర్యవంతమైన, ప్రత్యేకమైన ప్రయాణ అనుభవాన్ని అందించనుంది. కొత్త రోప్ వే పూర్తిగా సిద్ధమయిన తర్వాత, ప్రస్తుత రోప్ వే సేవలను నిలిపివేసి దానిని పూర్తిగా తొలగించనున్నారు.

### సింగపూర్ స్టయిల్లో ..!

సింగపూర్లోని సెంటోసా వద్ద అత్యంత ప్రజాదరణ పొందిన లూజ్ గ్రావిటీ రైడ్ కూడా విశాఖ వాసులకు అందించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్ని వయసుల కుటుంబాలకు ఎంతో ప్రజాదరణ పొందిన గురుత్వాకర్షణ ఆధారిత వినోద రైడ్‌గా భావిస్తున్నారు. విశాఖ పర్యాటకులు అంతర్జాతీయ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అదే స్థాయి అనుభవాన్ని విశాఖలోనే అందించాలనే ఉద్దేశంలో ఈ ప్రాజెక్ట్ను ప్రణాళికలోకి తీసుకొచ్చారు. ఎకో హైట్స్ కాటేజీలతో 360 డిగ్రీల రివాల్వింగ్ ఫైన్ డైన్ రెస్టారెంట్ అండ్ బే వ్యూ కేఫ్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ ప్రాజెక్టుల కోసం అర్హత గల కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. మరి కొన్ని రోజుల్లో ఈ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేందుకు ప్రణాళిక మరింత వేగవంతం చేయాలని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అధికారులను ఆదేశించారు.

# క్లౌడ్ సెంటర్‌గా సెంచూరియన్‌ను తీర్చిదిద్దాం!



**నెల్లిమర్ల, జూలై 12, మేజర్ న్యూస్:** సెంచూరియన్ విశ్వ విద్యాలయాన్ని క్లౌడ్ సెంటర్ గా తీర్చిదిద్దామని ఆ సంస్థ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఎన్. రావు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి అన్ని విభాగాల్లో కృత్రిమ మేథ(ఏఐ) చేరుస్తామని చెప్పారు. ప్రస్తుతం సెంచూరియన్ ఒక క్లౌడ్ సెంటర్ గా రూపొందిందన్నారు. దేశంలో అగ్రగామిగా ఉన్న 50 సంస్థలతో తాము ఎంఓయూ కుదుర్చుకున్నామన్నారు. ఇక్కడ విద్యార్థులకు డొమైన్ బేస్ ప్లేస్మెంట్స్ అందించడం తమ ప్రత్యేకత అన్నారు. ఇతర విశ్వవిద్యాలయాలకు భిన్నంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం తయారు చేస్తొన్నామన్నారు. ఇక్కడ రెండు సూపర్ పవర్ కంప్యూటర్లు ఉన్నాయన్నారు. అలాగే ఒల్డ్ యాప్స్ తయారు చేస్తొన్నామని వివరించారు. దేశంలోనే 28 నానో చిప్స్ తయారు చేస్తొన్న మొదటి విశ్వవిద్యాలయమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నైపుణ్యంతో కూడిన యువత అవసరమన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని యువతకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తొన్నామన్నారు.

# కోతలు లేని సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం: గంటా



**విశాఖపట్నం, జూలై 12, మేజర్ న్యూస్:** ఎలాంటి కోతలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు అందుకుంటోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం సాగర్ నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని.. చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రూ. 2 వేల పెన్షన్ రూ. 3 వేలు చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి, ఏడాదికి రూ.250 చొప్పున అయిదేళ్లు తీసుకున్నారని విమర్శించారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ. 15 వేల వంతున ఇస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక ఒక బిడ్డకే అమ్మఒడి ఇస్తామని ప్లేట్ తిప్పేశారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి అధికారంలోకి రాగానే రూ. 3 వేల పెన్షన్ ఒక్కసారిగా రూ. 4 వేలకు పెంచిందన్నారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా.. కూటమి ప్రభుత్వంలో 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చామని వివరించారు. అనంతరం షిర్డీ సాయి సాగరేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్పీలకు గంటా ట్యాబ్ లు అందజేశారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎండాడ ఎం.కె.1 లో భవన నిర్మాణ కార్మికులకు క్రెడాయ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను గంటా ప్రారంభించి మందులు పంపిణీ చేశారు. పలువురు క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి సర్కార్



**నెల్లిమర్ల, జూలై 9, మేజర్ న్యూస్:** గత ఎన్నికలలో మోసపూరిత హామీలు ఇచ్చి కూటమి సర్కార్ గద్దెనెక్కిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కన్వీనర్ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఎటి అగ్రహారం, రామతీర్థం, దన్నానపేట, సీతారామునిపేట, గొర్లిపేట, కొత్తపేట, సారిపల్లి, పూతికపేట, కొండగుంపాం, గరికిపేట గ్రామాలలో శనివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. బడ్డుకొండ మాట్లాడుతూ ప్రతి ఎన్నికలలోనూ మోసపూరిత హామీలు ఇవ్వడం చంద్రబాబుకి వెన్నెతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఎన్నికలలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి కీలక హామీలను నెరవేర్చలేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు బాబు షూరిటీ పేరిట బాండులు ఇచ్చి మోసం చేశారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాయకులు డి గిరిబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల రాజీపడవద్దు

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి



**పార్వతీపురం, జూలై 12, మేజర్ న్యూస్ :** జిల్లాలోని గురుకులాలు, వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల రాజీపడవద్దని సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమం. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వసతి గృహ వార్డెన్లను ఆదేశించారు. గురుకులాలు, వసతి గృహాల్లోని ప్రవేశ ఖాళీలన్నీ భర్తీ కావాలని, గ్రామాల్లో తిరిగి విద్యార్థుల ప్రవేశాలు చేయించాలని అన్నారు. తల్లితండ్రులు లేనివారు, తల్లి లేని, తండ్రి లేని వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పార్వతీపురం, విజయనగరం జిల్లాలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు రూ.143 కోట్లు నిధులు ఇచ్చామని, జిల్లాకు రూ. 3 కోట్లు మంజూరుచేసినట్లు చెప్పారు. ఆ నిధులతో స్వంత ఇంటికి తీసుకునే శ్రద్ధను కనబరచి వసతి గృహ మరమ్మతులు చేపట్టాలని వార్డెన్లను ఆదేశించారు. ముఖ్యంగా అందమైన టైల్స్ వేయడం, వంటగది, మరుగు దొడ్లను బాగా చేయించాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో లోపల మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవాలని, టాయిలెట్స్ లోపల లైట్లు ఉండాలని, అలాగే రక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రాంగణంలో ఉండే పొదలను పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించాలని తెలిపారు. తద్వారా విషసర్పాలు, కీటకాల ముప్పు ఉండదని, అయినప్పటికీ విద్యార్థులకు ముప్పు వాటిల్లితే వార్డెన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి తేల్చిచెప్పారు. వసతి గృహాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు అవసరమైన సామాగ్రిని ఉంచుకోవాలన్నారు. ఫినాయిల్, యాసిడ్ వంటివి విద్యార్థులకు అందుబాటులో ఉంచరాదని, విద్యార్థుల వద్ద సెల్ ఫోన్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అవసరమైన మేరకు మాత్రమే మందులు ఇవ్వాలని, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీహెచ్సీ లేదా ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని, అత్యవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వసతి గృహాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలో సీసీ కెమెరాలను ప్రతీ హాస్టల్ కు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.దుప్పట్లు, కంచాలు, గ్లాసులు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని, సీఎస్ఆర్ కింద మంచాలు, బెడ్స్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వంట చేసే కుక్ లకు శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం కొరకు జిల్లా సంక్షేమ ఆరోగ్యాధికారిని నియమించామని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఇన్ని చేస్తుందని, కావున మీ బిడ్డలుగా భావించి విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. సంక్షేమంలో సమస్యలు ఉంటే సచివాలయ సంక్షేమ సహాయకులకు తెలియజేయాలని, గతేడాదిలో అతిసారా, జ్వరాలు వచ్చే ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. నర్సింగ్ చదువుకునే విద్యార్థులకు జర్మన్ భాషను నేర్పించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. గురుకులాలు, వసతి గృహ విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, ఉపాధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను మంత్రి అభినందిస్తూ, వసతి గృహ విద్యార్థులకు బెడ్స్ ను ఎమ్మెల్యే, జేసీ, పీఓతో కలిసి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక,ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, పార్వతీపురం, విజయనగరం జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారులు ఇ.అప్పన్న, ఎం.అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వర రావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తహశీల్దార్ సురేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా



**పార్వతీపురం, జులై 12, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పార్వతీపురం పట్టణంలోని 30 వార్డు, ఒకటో వార్డులో శనివారం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయులు స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని వార్డు పరిధిలో వీధుల్లో తిరిగి ప్రజలను కలిసి వారి కష్టసుఖాలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను అడిగారు భవిష్యత్తులో చేపట్టబోయే పనులు గురించి ప్రజల నుండి సమాచారం సేకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కాలంలో పెన్షన్ పెంపు తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ అన్నా క్యాంటీన్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసినట్లు వెల్లడించారు త్వరలోనే మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తెలియజేశారు. నగరిలో ప్రజల ఖాతరు చేయకపోవడంతో మాజీ మంత్రి రోజా ఇక్కడికి వచ్చి తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు 154 నుంచి 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీలో పశ్చాత్తాపం లేదని వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా పార్టీ గెలవదని హెచ్చరించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాలన పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉండాలని ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వైసిపి కుట్ర చేస్తూ ఉందని మండిపడ్డారు గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతోందని వెల్లడించారు. తల్లికి వందనం పెన్షన్ పెంపు అన్నా క్యాంటీన్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**గుబ్బలక్ష్మీపురం, జూలై 12 (మేజర్ న్యూస్):** జియ్య మ్మవలస, కురుపాం మండలాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి అందించారు. జియ్యమ్మవలస గ్రామానికి చెందిన రాయల సంతోషి కుమారి, రాయల రామలక్ష్మి, కురుపాం గ్రామానికి చెందిన గౌడు ధనుష్ అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రాయల సంతోషి కుమారి కి 30,786/- , రాయల రామలక్ష్మి కి 30,000/-, గౌడు ధనుష్ కి 66,255/- రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కలిసేటి కొండయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాన్ని దరఖాస్తు ఆహ్వానం: రాజు



**పార్వతీపురం, జులై 12, మేజర్ న్యూస్ :** గెస్ట్ ఫాకల్టీ నియామకం కొరకు దరఖాస్తు ఆహ్వానం పలుకుతున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్వతీ పురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఖాళీగా ఉన్న ఫిషరీస్ (ఒకేషనల్) జూనియర్ అధ్యాపకులు పోస్ట్ ను గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన భర్తీ చేయబడును. అర్హత గల ఆసక్తిగల అభ్యర్థులు కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయము నందు దరఖాస్తు తో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలను ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల లోపల సమర్పించవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆడిటోరియం లో ఈనెల 15వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించు ఇంటర్వ్యూ కు హాజరు కావలెను. సూచించబడిన సమయము కంటే ఆలస్యంగా అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. ఇంటర్వ్యూకు హాజరు కాని అభ్యర్థుల అభ్యర్థిత్వము రద్దు చేయబడుతుంది

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



**పాచిపెంట, జూలై 12, మేజర్ న్యూస్ :** ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి బి. ప్రసాదరావు ఆదేశాల మేరకు విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికార్లు పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట మండలం పి కోనవలస చెక్ పోస్ట్ వద్ద శనివారం ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించు చుండగా కొత్తూరు మండలం కడుమ గ్రామం నుండి ఒడిశా రాష్ట్రం (నవరంగాపూర్) కు పిడిఎస్ బియ్యంతో నిండిన AP39-UU-4289 ప్రయాణిస్తున్న లారీ ను తనిఖీ చేయడం జరిగింది. వాహనాన్ని తనిఖీ చేయగా వాహనం నందు దాదాపు రూ. 15,83,400/- విలువ గల 34,800 కిలోల బరువున్న 700 బస్తాల పి డి ఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని స్థానిక తహసిల్దార్ తెలిపారు. కడుమ గ్రామం నకు చెందినరైస్ మిల్ ఓనర్ గోవింద రావు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో పైన పేర్కొన్న పిడిఎస్ బియ్యం కొత్తూరు మండలం, కడుమ గ్రామంలోని తెల్ల కార్డు లబ్దిదారుల నుండి సేకరించి ఒడిశా రాష్ట్రంలోని నవరంగాపూర్ నందు అమ్ముతామని లారీ డ్రైవరు తెలియచేసాడు. అంతట విజిలెన్స్ అధికారులు 700 బస్తాల పిడిఎస్ బియ్యం మరియు లారీ ను స్వాధీనం చేసుకుని సిఎస్డిటికి అప్పగించడం జరిగినది. మరియు ఈసీ చట్టం 1955 లో ని 6(ఎ) & 7(1) సెక్షన్ల కింద గోవింద రావు మరియు మానేపల్లి వెంకటేష్ (వాహన డ్రైవర్) ల పై కేసులు నమోదు చేయమని మరియు అవసరమైన క్రిమినల్ చర్యలు తీసుకోమని సిఎస్డిటి కి తెలియచేయడం అయింది. పై తనిఖిలలో విజిలెన్స్ అధికారులు ఇన్స్పెక్టర్ సింహాచలం, సబ్ ఇన్స్పెక్టర్ రామా రావు, పోలీస్ కానిస్టేబుళ్లు పురుషోత్తమ, తిరుపతి రావు మరియు రెవెన్యూ శాఖ అధికారి సి ఎస్ డి టి హేమలత మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## విస్తృత స్థాయి సమావేశంకు తరలి వెళ్లిన నాయకులు



**గరుగుబిల్లి, జూలై 12, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈమేరకు శనివారం చినమేరంగిలో మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో జరిగిన కురుపాం నియోజక వర్గం విస్తృతస్థాయి సమావేశంకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మరియు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం జరిగింది.కురుపాం నియోజకవర్గం వైఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈవిస్తృతస్థాయి సమావేశంకు మండలంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు,తెర్లి ఎల్ల మునాయుడు,మండల శంకరరావు, అక్కేన వెంకటనాయుడు,బొత్స అప్పలనాయుడు,మిరియాల సింహా చలం, అంబటి గౌరునాయుడు, చంద్రశేఖరరావు,అశోక్ బ్రహ్మ,బంకురు అప్పలనాయుడు, తదితర నాయ కులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలి రావడం జరిగిందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**సీతానగరం, జూలై 12, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఖాళీగా ఉన్న షార్ట్ హ్యాండ్ (ఒకేషనల్)లి జూనియర్ అధ్యాపకులు పోస్ట్ ను గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన భర్తీ చేయబడుతుందని. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లచ్చుపతుల దాలినాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అర్హత గల ఆసక్తిగల అభ్యర్థులు కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయము నందు దరఖాస్తు తో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలను ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల లోపల సమర్పించవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆడిటోరియం లో ఈనెల 15వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించు ఇంటర్వ్యూ కు హాజరు కావలెను. సూచించబడిన సమయము కంటే ఆలస్యంగా అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. ఇంటర్వ్యూకు హాజరు కాని అభ్యర్థుల అభ్యర్థిత్వము రద్దు చేయబడుతుంది అని తెలియజేశారు ఈ సమావేశంలో దాసరి రామకృష్ణ మాస్టర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరామ్ చిరస్మరణీయుడు



**విజయనగరం టౌన్, జూలై 12, మేజర్ న్యూస్:** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు,ఇంద్రజాలికులు,మానసిన వైద్యులు, రచయిత పట్టాభిరామ్ చిరస్మరణీయుడని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ వి ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. విజయనగరం జిల్లా మెజీషయన్ల ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రచయిత, సాహితీవేత్త, సముద్రాల గురుప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త, డాక్టర్ గోపాలరావు, విజయనగరం గిరిజన విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణలు మాట్లాడుతూ పట్టాభిరామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆదర్శ ప్రాయమని అన్నారు. కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలనం చేసిన సి డబ్ల్యు సి ఛైర్ పర్సన్ గోటేటి హిమబిందు, ప్రముఖ మెజీషియన్ శ్యామ్, ఎస్ బి టి మార్కెట్ పూర్వ అధ్యక్షులు పివి రామారావులు మాట్లాడుతూ పట్టాభిరామ్ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపారని, ఆయన బాటలో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గురజాడ పాఠశాల ప్రిన్సిపాల్ పూడి శేఖర్, ఇంద్రజాలికులు పవన్ ఆశీష్, క్రాంతికుమార్, సలీమ్, సైకాలజిస్టులు ఎస్ వి రమణ, శివ ప్రసాద్, రాజశేఖర్, రాంబాబు, ఎలిశెట్టి సురేష్, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఈపు విజయ్‌కుమార్ లు పట్టాభిరామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## 'కషాయాలు తయారు' చేయడం

### 'రైన్ ఫారెస్ట్ అలియన్స్' కో ఆర్డినేటర్ మాంద్రు మాణికుమార్



**కురుపాం, జూలై 12, మేజర్ న్యూస్:** కురుపాం మండలంలోని కొండ బారిడి గ్రామంలో బ్రహ్మాస్త్రం కషాయం రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమక్షంలో చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు అనుకూలంగా పడుతున్నందున పైరులు ఏపుగా పెరుగుతున్నందున పురుగులు- తెగుళ్ళు సోకే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా పురుగులకు - తెగుళ్లకు అవసరమైన కషాయాలు తయారు చేసుకుని నిల్వ చేసుకుని సరైన సమయంలో ఉపయోగించిన యెడల రైతులు ఆర్థికంగా నష్టపోకుండా , అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ విధానానికి కావలసిన ఐదు రకాల ఆకులు మెత్తగా నూరి వేసిన తర్వాత 10 లీటర్ల నీటిలో అరగంటసేపు బాగా ఉడికించడం జరిగినది .ఈ విధంగా చల్లారిన తర్వాత వడ పోసి ఆరు లీటర్ల కషాయంను, 200 లీటర్ల నీటిలో కలిపి అందుబాటులో ఆవు మూత్రం పది లీటర్లు కలిపి ఒక ఎకరా పైరుకు పిసికారి చేయాలన్నారు. బ్రహ్మాత్స%శీ% 3 నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చని అన్ని రకాల గొంగళి పురుగులకు, ఆకు తినే పురుగులకు, నివారించవచ్చన్నారు. పత్తి, జొన్న మిగతా ఇతర పంటలు కూడా ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల్ ఇంచార్జ్ పత్తిక.నరేష్, సిబ్బంది కే. రవి ,బి. విద్యాసాగర్ రైతులు పి. దాశరధి, బి శోభన్ బాబు, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

### గిజబ గ్రామ పరిసరాల్లో

# ఏనుగులు సంచారం

### వరినారు మల్లు ధ్వంసం చేస్తున్న ఏనుగులు

### పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు



**గరుగుబిల్లి ,జూలై 12, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామ పరిసరాల్లో శనివారం ఏనుగులు సంచరిస్తున్నాయి.సీతానగరం, బలిజిపేట మండలాల్లో సంచరించిన ఏనుగుల గుంపు గడిచిన మూడు రోజుల క్రితం మండలలోకి ప్రవేశిం చాయి.కొత్తపల్లి, శివ్వాం ,నందివాని వలస తదితర గ్రామాల్లో సంచ రించిన ఏనుగులు గుంపు ప్రస్తుతం గిజబ గ్రామంలో సంచరిస్తున్నాయి. నందివానివలస గ్రామంలో ఏను గులు పంట పొలాల్లోని వరినారు మల్లును ధ్వంసం చేస్తుండడంతో వరి ఉభాలు చేపట్ట లేమని రైతులు పేర్కొంటున్నారు.ఏనుగులు సంచరి స్తుండడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగులను తర లించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ సత్య సాయి సేవ సంస్థకి 50 వేలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 12 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస గ్రామంలో ఉన్న భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సంస్థ సభ్యులకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మందిర నిర్మాణం నిమిత్తం 50 వేల రూపాయలు విరాళంగా సత్య సాయి సేవా సంస్థ భజన మండలి సభ్యులకు శనివారం అందజేశారు. సత్యసాయి సేవా సంస్థ పేద ప్రజలకు భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు లచ్చిరెడ్డి జగన్నాథం, సత్య సాయి సేవ సంస్థ ప్రతినిధి కోలక నాగరాజు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కే. వీ.కొండయ్య తదితరులు ఉన్నారు.

## 'ప్రజా దర్బార్' ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 12 (మేజర్ న్యూస్):** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను ఇచ్చారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీశ్వరి సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కలిసేటి కొండయ్య, తదితరులు ఉన్నారు.

## 20న పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎన్నికలు



**బొబ్బిలి, జూలై 12, మేజర్ న్యూస్:** ఈ నెల 20న పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎన్నికలు జరుగుతున్నాయని అధ్యక్ష, కార్యదర్శుల విక్టర్, చుక్క శ్రీనివాసరావు తెలిపారు.ఈ ఎన్నికలు స్తానిక ఎన్జీఓ హెూంలో జరుగుతుందని చెప్పారు. దానికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని తెలియజేసారు.అదే రోజు ఉదయం 9 గంటలకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.

# నాబార్డ్‌తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి



బాడంగి, జూలై 12, మేజర్ న్యూస్: నాబార్డ్ బ్యాంకు తో గ్రామీణ ప్రాంతాల్లో వసతి సౌకర్యాలు పేద ప్రజల జీవన స్థాయి ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయని డి ఎం డబ్ల్యు ఎస్ ఆర్గనైజర్ ఎల్ శాంతి అన్నారు శనివారం 44వ నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాంతి డి ఎం డబ్ల్యు ఎస్ మండలి ఆధ్వర్యంలో స్థానిక ఎత్తు బ్రిడ్జి సమీపములో గల డి ఎం డబ్ల్యు ఎస్ కార్యాలయం ప్రాంగణంలో నాబార్డ్ జిల్లా డి డిఎమ్ పి. నాగార్జున ఆదేశాల మేరకు మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డు బ్యాంకు వారు రైతులు కోసం రైతు క్లబ్బులు, ఎఫ్ పి ఓ లుస్థాపించి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అనేక రకాల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి ఆర్థిక ఆసరాగా రైతులకోసం నిలిచింది, అని అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యత మెరుగుపరిచే విధంగా డి ఎం డబ్ల్యు ఎస్ చాలా అవగాహన సదస్సులు నాబార్డు సౌజన్యంతో నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎఫ్ పి ఓ డైరెక్టర్స్ భీమారావు, వెంకటరావు, ఎల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రసాద్



నెల్లిమర్ల, జూలై 12, మేజర్ న్యూస్: పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయీస్ నెల్లిమర్ల యూనిట్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎటివి ప్రసాద్ ఎన్నికయ్యారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ప్రసాద్, ఉపాధ్యక్షునిగా జి రాంగోపాల్, కార్యదర్శిగా పి సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బి కీర్తన, కోశాధికారిగా పి శంకరరావు, జిల్లా కౌన్సిలర్లుగా డివివిఆర్ ప్రభాకర్, పి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి రోహిణి ఎన్నికయ్యారు.

# పారాది గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం: ఏడీ మజ్జి



బొబ్బిలి, జూన్ 12, మేజర్ న్యూస్: పొలం పిలిస్తే కార్యక్రమంలో భాగంగా పారాది గ్రామంలో గ్రామసభ మరియు క్షేత్ర సందర్శన చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.రైతు ఆలు ప్రతి మరియు మొక్కజొన్నలో ఇప్పుడు తీసుకొని వలసిన జాగ్రత్తల గురించి విలువల యజమాన్యం మరియు పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల కోసం రైతులకు వివరించడం జరిగినది. మొక్కజొన్న పత్తిలో అడుగు ఎత్తు పంట అనగా 25 నుంచి 30 రోజుల పంట కాలములో రెండో దఫా ఇరువు నిమిత్తం నానో యూరియా మరియు నానో డీఏపీని ఎకరానికి అర లీటరు చొప్పున పిచికారి చేసుకున్నచో యూరియా డిఏపి రెండో కోటా కింద వాడవలసిన అవసరం లేదని చెప్పారు .అలాగే కత్తెర పురుగు నివారణకు మొక్కజొన్నలో ఇమామెక్టిన్ బెంజోయేట్ ఎకరానికి 100 గ్రాములు చెప్పిన మరియు పావు లీటరు వేప నూనె కలిపి పిచ్చుకారి చేసుకున్నచో కత్తెర పురుగు నివారించవచ్చునని చెప్పడం జరిగినది. అలాగే వరి నాట్లు వేసేటప్పుడు వారి నారు మనలు తుంచి వేయడం వలన ప్రధాన పొలంలో పీకపురుగు లేదా మువ్వ పురుగు నివారణ అరికట్టవచ్చుని దీనివలన పురుగుమందులపై ఆధారపడం తగ్గించవచ్చని రైతు పొలంలో ప్రయోగంగా చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు పారాది గ్రామ వ్యవసాయ సహాయకులు రేజేటి ఉష పాల్గొనడం జరిగినది.

# చవితికి సిద్ధమవుతున్న గణనాథుడు మట్టి విగ్రహాల తయారీకి ప్రధాన్యత ఇస్తున్న తయారీ దారులు





లక్కవరపుకోట జూలై 12, మేజర్ న్యూస్: వచ్చే నెల 26 న వినాయక చవితికి గణనాథుల ప్రతిమలు సిద్ధమవుతున్నాయి ముఖ్యంగా మారుతున్న వాతావరణం ప్రభుత్వాల ఆలోచన ధోరణి ద్వారా పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతగా ప్రజల ఆలోచించాలా చేపడుతున్న కార్యక్రమాల్లో ఫలితంగా ప్రజల్లో రాను రాను పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెరుగుతుందనే చెప్పాలి ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత వాతావరణ కాలుష్యం తగ్గించి చెట్లను పెంచడం వంటి వాటిలో ప్రజలు భాగస్వామ్యం అవుతున్నారు పండుగలో వాడే వస్తువులు పూజా సామాగ్రి దేవుని ప్రతిమలు సైతం వాతావరణ కాలుష్యతంగా ఉండాలని ధోరణిలో ప్రజలు ఉండటంవల్ల తయారీదారులు కూడా వాతావరణం కి హానిచేయని ముడి జరుగుతో వస్తువులు తయారీ పై దృష్టి చారించారని చెప్పొచ్చు కోవలోనే ఎస్.కోట్ నియోజకవర్గంలో బొమ్మల తయారీకి పేరెన్నిక గల రంగరాయపురం గ్రామానికి చెందిన బొమ్మల తయారీదారులు వినాయక విగ్రహాలను పూర్తి మట్టితో గడ్డి ఇతర సహజ సిద్ధ వనరులతో తయారుచేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు గ్రామానికి సమీపాన సంతపేట జంక్షన్ లో స్వయంబారపు ప్రసాద్ అనే బొమ్మలు తయారీదారుడు కేవలం పూర్తి సహజ సిద్ధ మట్టితో నిష్ణాతులైన పని వారిని తెప్పించి బొమ్మల తయారీ ప్రారంభించారు కలకత్తా వంటి మహా నగరానికి వెళ్లి అలంకరణ వస్తువులు తెప్పించి నిమజ్జనం సమయంలో విగ్రహం పూర్తిగా నీటిలో కరిగిపోయే విధంగా తద్వారా ఎటువంటి కెమికల్స్ నీటిలో విడుదల కానీ జల కాలుష్యం చేయని వస్తువులతో బొమ్మలు తయారు చేస్తున్నట్లు తెలిపారు ఎన్నో ఏళ్ల నుంచి బొమ్మలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తయారు చేసేవారమని ఇది పూర్తి పర్యావరణానికి హాని కలిగించే మెటీరియల్ కనుక తాను కూడా పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా ఫీల్ అవుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని పూర్తిగా వదిలేసి సహజ సిద్ధం మట్టితో వినాయక విగ్రహాలు ఇతర విగ్రహాలు తయారుచేసి ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉంచానని కావలసినవారు తన వద్దకు వస్తే మీరు కోరుకున్న రీతిలో పూర్తి మట్టితో విగ్రహం తయారు చేసి ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మట్టి విగ్రహాలే ప్రజలందరూ పూజలు ఉత్సవాలలో వినియోగించాలని ప్రజలకు సూచించారు ఇప్పటికే సిద్ధంగా అమ్మ కానికి అనేక అనేక రూపాల్లో వినాయక ప్రతిమలు తయారు చేయబడ్డాయని కావలసినవారు సంతపేట జంక్షన్ కి వచ్చి తీసుకు వెళ్ళవచ్చు అన్నారు

# గెస్ట్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు

దత్తిరాజేరు, జూలై 12, (మేజర్ న్యూస్): మరడాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కే సతీష్ ప్రకటన ద్వారా తెలిపారు. ఫిజిక్స్ సబ్జెక్టు కొరకు అర్హత గల అభ్యర్థులు 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కళాశాలలో దరఖాస్తులు అందించాలని తెలిపారు.16 న ఉదయం 10 గంటలకు విజయనగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.

# అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యం పట్టివేత

## ఎర్రయ్య పై 6ఎ కేసు నమోదు





పూసపాటిరేగ, జూలై 12, మేజర్ న్యూస్: మండలంలోని తిప్పలవలస గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వమించిన పిడిఏఫ్ బియ్యం పై పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులను నిర్వహించి 40.21 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పిడిఎస్ కు చెందిన రేషన్ బియ్యం తిప్పలవలస గ్రామానికి చెందిన రాయితీ లక్ష్మీ ఇంట్లో ఉన్న విషయాన్ని గ్రామస్తులు జిల్లా సంయుక్త కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనితో జెసి భోగాపురం, గంట్యాడ, రాజాం, గజపతినగరం చెందిన పౌరసరఫరాల శాఖ ఉపతాసిల్దార్లు మురళి, మూర్తి, చిరంజీవి, తిరుపతి బృందంగా ఏర్పడి అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం పై దాడులను నిర్వహించారు. రాయితీ లక్ష్మి ఇంట్లో మొత్తం 40.21 క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉన్నట్లు సాదాల్లో అధికార బృందం గుర్తించారు. దీనితో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు రాయితీ లక్ష్మీ భర్త అయిన ఎర్రయ్య పై 6%ఖ% కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని భోగాపురం పౌరసరఫరాల శాఖ గుడాంకు తరలించారు. పట్టుబడిన బియ్యం పై పలు అనుమానాలకు తావిస్తోంది. మండలంలో కొందరు డీలర్ల ప్రమేయం వల్లే పేదల బియ్యం ఇలా పక్కదారి పడుతున్నట్లు బహిరంగంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో పౌరసరఫరాల శాఖ నిర్లక్ష్యంపై కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వ్యక్తం అవుతున్నాయి. గ్రామస్తులు సాక్షాత్తు జిల్లా సంయుక్త కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వరకు పౌరసరఫరాల శాఖ మొద్దు నిద్ర వీడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ మొద్దు నిద్రను వీడి పక్కదారి పడుతున్న పిడిఏఫ్ బియ్యాన్ని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అబ్దుల్ కలాం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు పేదలకు సహాయం



లక్కవరపుకోట, జూలై 12, మేజర్ న్యూస్:మండలంలోని రంగరాయపురం గ్రామ కేంద్రంగా పనిచేస్తున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల సేవలో భాగంగా జూలై నెల మాసానికి ట్రస్ట్ ముఖ్య సభ్యులు కోసూరు తాతారావు పెద్దాయన రంగరాయపురంకి చెందిన సర్పంచ్ రామలక్ష్మి తదితరులు అందించిన ఆర్థిక సహాయంతో మండలంలో అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో పేదలకు నిత్యవసర వస్తువులు ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు ఈశ్వరరావు తెలియజేశారు దాతలు అందించిన సహాయం మేరకు ప్రతినెలా క్రమం తప్పకుండా పేదలకు తోచిన సహాయాన్ని అందించగలుగుతున్నామని ఈ సహాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారికి భగవంతుడు మంచి చేస్తాడని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు తక్షణమే తొలగించాలి



**అచ్చుతాపురం, జులై 12, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అక్రమంగా నడిపిస్తున్న బెల్టు షాపులు 3000 పై పై మాట గోవా యానం నుండి వరదల వస్తున్నా అక్రమ కల్తీ మద్యం మద్యం కల్లుగీత చిన్న భిన్న పట్టించుకోని ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ సోమవారం ఉదయం 10 గంటలకు అనకాపల్లి కలెక్టరేట్కు మోకులు ముస్తాబులు తో తరలి రండి నిత్యం గ్రామాలలో కలకలలాడే కళ్ళు గీత కార్మికులు కుటుంబాలు కష్టాల్లో ప్రభుత్వం పడేసింది కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోకపోయినా ప్రాణాలు తెగించి చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు గత ప్రభుత్వంలో కూడా కొల్లగీత కార్మికులకు కష్టాలు పడ్డారు అందువల్ల ఓటమి పాలయ్యింది. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా తలరాతలు మారుతాయ ని గీత కార్మికులు కుటుంబాల ఆశించారు కానీ కూటమి ప్రభుత్వంలో ఊరువాడ ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా గుడి బడి చర్చి దేవాలయాలు తేడా లేకుండా పెట్టించి పగలు రాత్రులు తేడా లేకుండా కళ్ళు అమ్మకాలు లేకుండా గీత కార్మిక కుటుంబాలను ఆర్థికంగా ఘోరంగా ప్రభుత్వం దెబ్బతీసింది కేరళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు కానీ ఆంధ్ర రాష్ట్రంలో రసాయనాలతో తయారైన బీరు బ్రాందీ విస్కీలను ప్రోత్సహిస్తూ లక్షలాది గీత కార్మికుల కుటుంబాలు ఉపాధిని కోటమీ ప్రభుత్వం దారుణంగా దెబ్బతీ సింది సుమారు మూడువేల బెల్ట్ షాపులు మద్యం సిండికేట్ లో ప్రభుత్వ పెద్దలు ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ కలిసి అక్రమముద్యం వరదల పారిస్తూ బెల్ట్ షాపులు తమ అనుమతులతో పెట్టించి విచ్చలవిడిగా మీకెంత మాకెంత అనే పద్ధతిలో రాత్రి పగలు తేడా లేకుండా అందిస్తున్నారని పత్రిక ద్వారా చూస్తున్నాము అనకాపల్లి జిల్లాలో కే కోటపాడు మండలంలో దాలివలస ఆర్లి రంగనాయుడుపాలెం గుండు పాలెం దాసపల్లి వారాడ ఐదు లక్షలు మూడు లక్షలు ఎనిమిది లక్షలు నాలుగు లక్షలు 9 లక్షలు బహిరంగ వేలంలో బ్రాందీ అనాధకార బెల్ట్ షాపులు వేసి జిల్లా పరిధిలో కళ్ళు చెదిరేలా బెల్ట్ షాపులు ఉన్నాయని మద్యం వేరులే పారుతుందని ప్రతి పత్రికల్లో చూస్తున్నాము గ్రామాల్లో రామాలయాలు పక్కనే రాత్రి పగలు తేడా లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయి అయినా పట్టించుకునే నాథుడు జిల్లాలో ఏ మండలంలోని అయినా మద్యం మాత్రం వరదల పాడుతుంది ఇది నేటి బాధితులు పరిస్థితి ఉంటే మంత్రి శాఖ అనకాపల్లి జిల్లాలో డిప్యూటీ కమిషనర్ ఎక్స్చేంజ్ సూపర్డెంట్ నాయకులు తో ముఖాముఖిగా మాట్లాడుతూ బెల్ట్ షాపులు గ్రామాల్లో ఎక్కడ లేదని స్పష్టంగా చెప్పారు అదనపు మద్యం ఉంటే కేసులు పెడతామన్నారు మద్యం షాపులు నిబంధనలు పాటించాల్సిందే అన్నారు ఎప్పటికప్పుడు తనిఖీలు కొనసాగిస్తున్నామన్నారు వారి పైన చెప్పిన విషయాలు ఒకటైన అమలు చేశారా ముఖ్యమంత్రి ఎక్స్చేంజ మంత్రి అమ్మిన మద్యం షాపులు వెనుక రూములు పెట్టి అమ్మిన బెల్ట్ తీస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరించారు బెల్ట్ షాపులపై కొరడా కురిపిస్తామని 3.4.2025 ఎక్స్చేంజ్ ఉన్నత అధికారులు సమీక్ష సమావేశంలో ఎక్సేంజ్ మంత్రి ఆదేశించాము బెల్ట్ షాపులు పెరుగుతున్నాయి తప్ప ఎక్కడ ఒక షాప్ తొలగించిన పాపం లేదు నేను అలాగే చెబుతాను మీ పని మీదే అని కింద అధికారులు మాములుగా ఆదేశాలు ఇచ్చిన వారి ఆదేశాలు కింద అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు అక్రమముద్యం ఆగను లేదు గీత కార్మికులు అంటే చిన్న చూపా....గీత కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు ఒక్కటే ప్రభుత్వ అమలు చేయడం లేదు రద్దు చేయకుండా గీత కార్మికులకు తీరని అన్యాయం చేసింది ఎన్నికల ముందు గత కార్మికులకు 340 మద్యం షాపులు ఇస్తామని ప్రణాళికలో ప్రకటించారని ఎన్నికలు అనంతరం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గీత కార్మికులకు మోసం చేశారు వృత్తి అధినేకారణ గురించి ఆలోచించే ప్రభుత్వం లేనప్పుడు తన స్వార్ధాలు కోసం ఎన్ని ప్రభుత్వాలు మారిన ఏ ప్రభుత్వం అధికారులు ఉన్న అభ్యతకాలను కుటుంబాలకు పరుగదేమో లేదని తక్షణం పరిష్కారం చేయాలని చోడపల్లి కొల్లగీత కార్మిక సంఘం అధ్యక్షులు గండిపోయిన అప్పారావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ జిల్లాలో ఉన్న 3000 బెల్టు షాపులుతక్షణం తొలగించి కుటుంబాలను ఆదు ఎక్స్చేంజ్ పాలసీ గా అమలు చేయాలి జిల్లాలోని ఎక్స్చేంజ్ సర్కిల్స్ పరిధిలో లక్షల్లో బెల్ట్ షాపులు వేలం వేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి బెల్ట్ షాపుల వల్ల ఉపాధి కోల్పోయిన కల్లుగీత కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలి అని కోరారు.

## చెట్టుపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పండ్ల తోటలు పెంచే కార్యక్రమం



**నర్సీపట్నం, జూలై 12, మేజర్‌న్యూస్:** మండలం చెట్టుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం వి ఆర్ పి షేక్ జిలాని పర్యవేక్షణలో కూటమి నాయకులు చేతుల మీదుగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి సంబంధించి మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి జనసేన నాయకులు ఇన్నం రమణ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నిర్ణయం మేరకు నర్సీపట్నం నియోజకవర్గంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పండ్లతోటల పెంపకం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కూటమి నాయకులు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగిన ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని అన్నారు. ఈ అవకాశం రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఫణి, గ్రామ పెద్ద గజాల సూరిబాబు, జనసేన నాయకులు రమణ, కో-ఆపరేటివ్ చైర్మన్ అప్పికొండ రాజు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మట్టా సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు కలిమి సత్తిబాబు ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## గండి బాబ్జిని కలిసిన కోఆపరేటివ్ చైర్ పర్సన్ సభ్యులు



**సబ్బవరం, జూలై 12, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం మొగిలిపురం గ్రామంలో గల మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ని తన నివాసంలో కలిసిన శ్రీ దుర్గమాంబ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహాయక సహకార సంఘం (ది కోపరే టివ్ బ్యాంక్ ) నూతన చైర్ పర్సన్, గండి దేవుడు, బోర్డు డైరెక్టర్లు, పల్ల తాతారావు, బొబ్బర కన్నారావు , తన నివాసంలో గండి బాబ్జి నీ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు, ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ రైతులకు అండగా ఉండి బ్యాంకు అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా కృషి చేయాలని తన సూచనలను ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో షాప్ డైరెక్టర్ పి.బి.వి.ఎస్.ఎన్ రాజు (బుచ్చిరాజు), గండి వంశీ , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు , బర్ని ఖానా సాయినాథరావు, కోటన్న అప్పారావు, దాసరి రమణ, కోరాడ శ్రీను, బల్ రెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ,తదితరులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు.

## ఫిజికల్ డాక్యుమెంట్ విధానాన్ని కొనసాగించండి, డిజిటల్ లాకర్ వద్దు




**సబ్బవరం, జూలై 12, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం గొట్టివాడ లో గల జిఎన్ఎస్ కళ్యాణ మండపంలో ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజుల లేఖర్ల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం జరుపుకున్నారు. అనకాపల్లి జిల్లాలో గల దస్తావేజు లేఖరులు అందరూ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో నాలుగు లక్షల దస్తావేజులేఖరులు తమ భార్య పిల్లల్ని, తల్లిదండ్రులను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ డిజిటల్ ను పునఃఆలోచన చేయాలని అన్నారు. దస్తావేజు లేఖర్లు సహాయకులు, టైపిస్టులు ఇలా ఎంతోమంది ఉపాధిని కోల్పోతున్నారు. దస్తావేజులను సమర్పించడానికి ఎలక్ట్రికల్ మార్గాన్ని ఉపయోగించడం ఉపసంహరించుకోవాలి ప్రభుత్వం అందించిన టెంప్లేట్లను పూరించడం ఉప సంహరించుకోవాలి. దస్తావేజు లేఖర్లు స్టాంపు వేండర్లా జీవనోపాధిని కాపాడాలి. ఈ స్టాంపు వద్దు ఎస్ జె స్టాంపు ముద్దు. నాన్ జ్యుడీషియల్ స్టాంపులు సప్లై చేయాలి. ఈ కార్యక్రమంలో, గున్న జీరో చిదంబర స్వామి, రమేష్, వాసు, మురళీకృష్ణ, ఉమామహేశ్వరరావు, పాలవెల్లి, ఎస్. ఆర్ మూర్తి, దస్తావేజు లేఖర్లు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి



**రావికమతం, జులై 12, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారని కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు ఈనెల 7న టి. అర్జాపురం గ్రామానికి చెందిన ఆరి వెంకటేష్ నర్సీపట్నంలో వ్యాపారం ముగించుకొని స్వగ్రామం తిరిగి వస్తుండగా కొత్తకోట సమీపంలో గజాల కట్టు వద్ద బైకు అదుపుతప్పి బోల్తా పడి తీవ్ర గాయాలకు గురైన విషయం తెలిసిందే. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆనాడే విశాఖపట్నం ప్రైవేట్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం ప్రధాని కుటుంబ సభ్యులకు అప్పగించారు గ్రామంలో శనివారం అంత్యక్రియలు పూర్తి చేశారు.

# చిన్నారుని వైద్యానికి లక్షా ఏభై వేలు ఆర్ధికసాయం

**- అడగగానే స్పందించిన అందరికీ ధన్యవాదాలు..**

**- ఆపదలో ఉండేవారికి చేయూతనిద్దాం**

**- ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ మార్పు. విజయకుమార్**



**నరసన్నపేట, జూలై 12, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉండేవారికి చేయూతనిద్దామనే సంకల్పంతో స్పందించిన అందరికీ ధన్యవాదాలు అని ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు. విజయకుమార్ శనివారం అన్నారు. స్థానిక ఇందిరానగర్ కాలనీలో నివాసముంటున్న నాగరాజు, మీనా దంపతులకు శనివారం దాతల ద్వారా సేకరించిన 1,50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. నాగరాజు మీనా దంపతుల నిరుపేద కుటుంబానికి చెందిన కె. శ్యాంచరణ్ ఈదుల వలస మోడల్ పాఠశాలకు వెళ్తూ మార్గమధ్యంలో జరిగిన ప్రమాదంలో కాళ్లు చేతులు, కాలర్ బోన్ విరిగి పోవడంతో, తలకు తీవ్రమైన గాయాలైన విషయం అందరికీ తెలిసిందే, మెరుగైన వైద్యం కోసం, శ్రీకాకుళం కిమ్స్ కు తరలించగా, పరిశీలించిన వైద్యులు, విరిగిన కాళ్ళు, చేతులకు శస్త్ర చికిత్స అవసరమని, బ్రెయిన్ కు రంధ్రం ఏర్పడిందని తెలపగా, పేద కుటుంబం కావటంతో, స్పందించిన, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ మార్పు. విజయకుమార్ తనకు తెలిసిన సామాజిక మాధ్యమాల ద్వారా, స్నేహితులు, దాతలు సహకారంతో సుమారు లక్షా ఏభై వేల రూపాయల ఆర్థికసహాయాన్ని, బాధిత కుటుంబ సభ్యులకు అందించి అండగా నిలిచారు. మనసున్న దాతలు, ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కుటుంబానికి అండగా నిలవడం పట్ల మార్పు విజయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. సామాజిక బాధ్యతతో సహకారం అందించిన దాతలు అందరికీ కృతజ్ఞతా పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం. శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాడ్మింటన్ పోటీలను
# ప్రారంభించిన ఎమ్మెల్యే

**- బాడ్మింటన్ క్రీడతో మానసిక ధృఢత్వం**

**- శాసనసభ్యులు గొండు. శంకర్**



**శ్రీకాకుళం, జూలై 12, మేజర్‌న్యూస్:** బాడ్మింటన్ క్రీడతో మానసిక దృఢత్వం, మానసిక ఉల్లాసంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమని శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక శాంతినగర్ కాలనీ, ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్తీడలకు వేదిక జిల్లా అని, క్రీడలలో బాడ్మింటన్ కు ప్రత్యేక స్థానముందని, ఒలంపిక్ లో మన దేశ కీర్తిని ఇనుమడింపజేసిన ఘనత కరణం. మల్లేశ్వరిని గుర్తుచేసుకోవాలని, అదే ఘన కీర్తిని బాడ్మింటన్ లో ప్రతీ క్రీడాకారుడు సాధించి, జిల్లా పేరును, బారతదేశంతోపాటు, ప్రపంచ దేశాల కు తెలియజేయాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకొనే విధంగా కృషిచేస్తూ, ప్రపంచపటంలో శ్రీకాకుళాన్ని ముఖ్యమైన క్రీడాప్రదేశంగా గుర్తించాలని, ప్రభుత్వం తరుపున క్రీడాకారులకు సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ శిర రమణయ్య బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష బృందం, క్రీడాకారులు, తల్లితండ్రులు, స్థానికులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు మండల సర్వసభ్య సమావేశం

**ఆమదాలవలస, జూలై 12, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్. వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అజెండాలో పొందుపరిచిన ప్రభుత్వ సేవలను సభ్యులకు వివరించడం జరుగుతుందన్నారు.

## మృతుల కుటుంబాలను
# పరామర్శించిన సిరిపురం



**కొత్తూరు, జులై 12, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వర రావు శనివారం పరామర్శించారు. ఈ మండల పరిది మెట్టూరు సర్పంచ్ ప్రతినిధిమరియు ఉప సర్పంచైన మొజ్జాడ చక్రపాణి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు శనివారం మెట్టూరు వెళ్లి చక్రపాణి కుటుంబీకుల్ని పరామర్శించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ప్రఘాడ సానుభూతి వ్యక్తం చేశారు. చక్రపాణి చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదే విధంగా ఆకుల తంపర కు చెందిన పసల రామారావు మృతి చెందడం తో ఆయన కుటుంబస్తులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కర రావు, కే దమయంతి పాల్గొన్నారు.

# 15న జాబ్ మేళా

**డుంబ్రిగుడ, జూలై 12, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 15న జాబ్ మేళాను నిర్వహించనున్నామని జాబ్ మేళా కో-ఆర్డినేటర్ బొజ్జన్న తెలిపారు. సీడాప్, డీడీవై, జీకేవై ద్వారా యువతకు ఎలక్ట్రిషియన్, ఆపరేటర్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. టెన్త్,, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హత, కుల, రేషన్, ఉపాధిహామీ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. పూర్తి సమాచారం కొరకు 9014412898కు సంప్రదించాలని ఆయన కోరారు.

# వైసీపీ చెర నుంచి ప్రజలకు విముక్తి

**కూటమి ప్రభుత్వ పాలనతో అందరిలో సంతోషం**

**: టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ**

**సారవకోట, జూలై 12, మేజర్‌న్యూస్:** వైసీపీ చెర నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. సారవకోట మండలం క్లస్టర్ 6 పరిధిలో అక్కివలస, బుడితి తదితర గ్రామాల్లో శనివారం 'సుపరిపాల నలో తొలి అడుగు' కార్యక్రమంలో స్వయంగా పాల్గొని మాట్లాడారు. ప్రజలెవరూ వైసీపీ మాయమాటలను నమ్మవద్దని కోరారు. ప్రతి పనినీ రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు రాజకీయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. వైసీపీ నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండండి.. వారి మోసాలకు మీరే బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన ప్రతి హామీని దశ లవారీగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. భవిష్యత్లో కూటమి పాలనతో ప్రజలకు మరింత మంచి జరుగుతుందాన్నారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కో యూనిట్ ఇంచార్జి సారవకోట రామారావు, బూత్ ఇంచార్జి థాంగుడు వెంకటరమణ, గుమ్మపాడు పంచాయతీ టీడీపీ అధ్యక్షులు హనుమంతు వెంకటరమణ మూర్తి, బలగ భాస్కర్, బోర ధనుంజయా నాయుడు, ముద్దాడ లక్ష్మణరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి లక్ష్యం

**- మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ**



**దేవరాపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** ప్రజల సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ అన్నారు. శనివారం మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన ప్రధాన పథకాలు ప్రజల్లో ఆనందం కనిపించిందన్నారు. విద్య, వైద్యం, వృద్ధాప్య పింఛన్లు, నిరుద్యోగ భృతి వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై ముద్రించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ పెద్దాడ ఎరుకనాయుడు, గంటా సత్యారావు, గంట సత్యం నాయుడు, కంచిపాటి అప్పలరాజు, గంట రామదండు, కంచిపాటి సూరిబాబు, ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## కొండ ప్రాంతం సర్వే నెం. 87లో గ్రావెల్ దందా



**అచ్చుతాపురం, జూలై 12, మేజర్‌న్యూస్:** అక్రమంగా జెసిబి మెసినరీ సహాయంతో సుమారు 4 ట్రాక్టర్లతో పదుల సంఖ్యలో శనివారం గ్రావల్ అక్రమ రవాణా చేసారు. స్థానికులు తహాశీల్దార్కు ఫిర్యాదు చేయడంతో అక్రమ గ్రావల్ త్రవ్వకాలు నిలిపివేసారు. అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి విఆర్వో లే దగ్గరుండి గ్రామం పునాదుల్లోకి తోలుస్తున్నారు కావాలంటే వీఆర్వోలు అడగండి అని అంటున్నారు ఎవరూ లేని సమయం చూసుకొని తిరిగి అక్రమార్కులు రెచ్చిపోవచ్చునని స్థానికులంటున్నారు. యథేచ్ఛగా గ్రావల్ త్రవ్వకాలు అక్రమంగా జరపడంతో ప్రభుత్వ ఆస్థికి నష్టం కలగడమే కాకుండా, పర్యావరణానికి బారీ ముప్పు వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన చేందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్థులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## 8 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**- 3 బైకులు, 8 సెల్ ఫోన్లు, 7600 నగదు స్వాధీనం**

**దేవరాపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగొట్ల గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పేకాట శిబిరం నిర్వహిస్తున్నారని అందిన ముందస్తు సమాచారంతో దేవరాపల్లి ఎస్ఐ టి. మల్లేశ్వరరావు, తన సిబ్బందితో పేకాట శిబిరం పై శుక్రవారం రాత్రి, దాడి చేసి ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్ళు, ఎనిమిది సెల్ ఫోన్లు, రూ. 7600 నగదు స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయకుంటే తరిమికొడతాం



**దేవరాపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** పెదకోట ఏరియా (రేగులపాలెం) చింతలపూడి ఏరియాలో హైడ్రో పవర్ ప్లాంట్లుకు అనుమతులు వెంటనే రద్దు చేయకుంటే తరిమి కొడతామని గిరిజనులు స్పష్టం చేసారు. రేగులపాలెం వద్ద గత నాలుగు రోజులు నుండి అదాని హైడ్రోపవర్ ప్లాంట్లుకు వ్యతిరేకంగా గిరిజనులు వంట వార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. శనివారం అదాని చిత్ర పటాలను దగ్ధం చేసి గిరిజనులు సాంప్రదాయం విల్లుంభులతో పెద్ద ఎత్తున ఆందోళన చేసారు. వీరికి మద్దతుగా ఏపీ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు డి. వెంకన్న పాల్గోని మాట్లాడారు. రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూ వబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా పెదకోట ఎరియాలో 800 మేగవాట్లు ఉన్న దాన్ని 1800 మేగవాట్లుకుపెంచడం పై ఆయన అగ్రహాం వ్యక్తం చేశారు. పెదకోట ఏరియా రేగులపాలెం ప్రాంతంలోని రైవాడ చింతలపూడి మారిక మద్య లో 900 సామర్థ్యంతో లిఫ్టడ్ పంప్ట్ డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అను మతులు మంజూరు చేసాయని తెలిపారు. రైవాడ ఆయకట్టు రైతులకు విశాఖ ప్రజల త్రాగు నీటి అవసారాలుకు తీవ్రమైన విఘాతం కలిగిస్తుందని అగ్రహాం వ్యక్తం చేసారు. రైవాడ లాంటి భారీ ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని, వీటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే ప్రభుత్వ ఇచ్చిన జీవో నెంబరు 51 పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో జె ఈశ్వరావు అరుణ్ దేముడు, గోవిందు, ఆర్ కె.డి ఈశ్వరావు చిన ఎర్రయ్య, సప్పి దేముడు అదిక సంఖ్యలో మహిళలు గిరిజనులు పాల్గోన్నారు.

## 13న తామరబ్బలో శ్రీ సత్యసాయి ఉచిత సమగ్ర వైద్య సేవా శిబిరం



**దేవరాపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలోని తామరబ్బ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 13న శ్రీ సత్య సాయి ఉచిత సమగ్ర వైద్య సేవా శిబిరం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సంస్థ జోన్ ఇంచార్జ్ సిహెచ్ వి రవిశంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన తామరబ్బ పరిధిలోని గిరిజన గ్రామాల్లో పర్యటించి వైద్య శిబిరం విశిష్టత గురించి తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, ఎముకలు కీళ్లనొప్పులు, కంటి జబ్బులు, పిల్లల వ్యాధులు, స్త్రీ సంబంధమైన వ్యాధులు, దంత వైద్యులు చర్మవ్యాధులు, గొంతు ముక్కు చెవి వ్యాధులు సంబంధించి ప్రముఖ వైద్య నిపుణులు వచ్చి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని తామరబ్బ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఈనెల 14న మండల స్థాయి సమావేశం

**సారవకోట, జూలై 12, మేజర్‌న్యూస్:** ఈనెల 14 సోమవారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి అధికారు లు తోపాటు పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ సిబ్బంది ఏఎన్ఎం లుమండల స్థాయి సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో మోహన్ కుమార్ కోరారు ఈ సమావేశము పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2.0 పై పై జరుగునని తెలిపారు.

# టిడిఆర్ బాండ్లను నిర్వాసితులు ఐక్యంగా ఎదుర్కోవాలి

**- విశాఖ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బి గంగారాం పిలుపు**



**అచ్చుతాపురం, జూలై 12, మేజర్‌న్యూస్:** రోడ్డు విస్తరణలో భూములు, ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులు టిడిఆర్ బాండ్లను ఐక్యంగా ఎదుర్కోవాలని విశాఖ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు, 78వ వార్డ్ కార్పొరేటర్ బి గంగారం పిలుపునిచ్చారు. మండల కేంద్రం మునగపాక లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అనకాపల్లి- అచ్చుతాపురం నిర్వాసితుల 24 గంటల దీక్ష శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు నష్టపరిహారం అంటూ ఇస్తున్న టిడిఆర్ బాండ్లు చట్ట వ్యతిరేకం అన్నారు. కొంతమంది దళారీలు తమ పబ్బం గడుపుకునేందుకు ఈ బాండ్లను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. లేని భూమి ఉన్నట్లు చూపించి తమ జేబులు నింపుకోవడానికి చేసే మోసం టిడిఆర్లు అన్నారు . నాయకులు ఎన్నికలకు ముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన మరొక మాట చెప్పి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. పల్లె ప్రాంతాలలో టీడీర్లు ఇస్తామని చెప్పడం సరికాదన్నారు .100 అడుగులు విస్తరణ పేరు చెప్పి 150 అడుగుల వారి ఆధీనంలో తెచ్చుకొని నిర్వాసితులను మోసగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు అచ్యుతాపురం పరిశ్రమల పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ. 347 కోట్లు కేటాయిస్తుందని 150 కోట్లు నిర్వాసితులకు ఇవ్వడం ప్రభుత్వానికి ఏపాటిదని ప్రశ్నించారు. నిర్వాసితులు ప్రతిఘటిస్తే సెంటు భూమి కూడా తీసుకోలేరని చెప్పారు. నిర్వాసితులకు పరిహారం చెల్లించే వరకు 14 గ్రామాల ప్రజలు ఐక్య పోరాటానికి సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం దీక్షలో పాల్గొన్న సీపీఎం నాయకులు, నిర్వాసితులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ శంకర్రావు, నిర్వాసిత సంఘ కన్వీనర్ ఆర్ రాము, సిపిఎం నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కర్రీ అప్పారావు, కే రామ సదాశివరావు, ఎస్ కనుమ నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, కొండ్రపు సోమ నాయుడు, పెంటకోట సత్యనారాయణ, కడారి అప్పారావు, కాండ్రేగుల బాబురావు, కాండ్రేగుల రామసూర అప్పారావు, నిర్వాసితుల సంఘ నాయకులు బొడ్డేడ సోమ సుందర్ రావు, పెంటకోట జగన్నాథం, ఎంవీఎస్ నారాయణ, టెక్కలి గంగు నాయుడు, తనకాల జగ్గారావు, పొలమురిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై ప్రశ్నించినందుకే దాడి..



**శ్రీకాకుళం, జూలై 12, మేజర్‌న్యూస్:** ఎన్ఆర్ఈజీఎస్ పిఆర్ నిధులు దుర్వినియోగం పై శ్రీముఖలింగం కరకట్ట పైన నిర్మించిన కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రభుత్వ నిబంధనలు నాణ్యత ప్రమాణాలు పాటించలేద ని పి జి ఆర్ ఎస్ లో చీఫ్ ఇంజనీర్ అమరావతి వారికి కి చేసిన ఫిర్యాదు ఇచ్చినందుకు ఆ బిల్లులు పెండింగ్లో పెట్టినందుకు ఆ రోడ్డు వెండర్స్, మొత్తం పదిమంది కక్షకట్టుకుని శ్రీముఖలింగం బీసీ హాస్టల్ దగ్గర కాపు కాశి కర్రలతో దాడి చేసి హత్య ప్రయత్నం చేశారని నాయుడు గారు రాజశేఖర్ తెలియజేశారు.స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేస్తే వెంటనే ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సీఐ ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి ఎస్సై తో కలిసి శ్రీముఖలింగం బీసీ హాస్టల్ దగ్గర విచారణ చేసి కేసు నమోదు చేశారని తెలియజేశారు. ఈ విధంగా కూటమి కార్యకర్తలు నాయకులు దాడులు చేసి అవినీతి నుంచి తప్పించుకోవాలనుకోవడం వాళ్ళ భ్రమ అవినీతిని అరికట్టాలి గాని దాడులు చేయడం ఎంతవరకు సమంజసం ?పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేస్తే దాడులు చేయాలని ఉందా !ఇది పద్ధతి కాదు రాష్ట్ర హైకోర్టు దృష్టికి కూడా తీసుకెళ్తాం.. రెండుసార్లు గతంలో నేను జాతీయ పార్టీ తరఫున పార్లమెంటుకు పోటీ చేశాను. నాకే ఇటువంటి సమస్య వస్తే సామాన్య ప్రజలు సగటు మనిషి పరిస్థితి ఎలా ఉంటుందో చూసుకోవాలి .కూటమి ప్రభుత్వం అవినీతి అరికట్టడం లక్ష మంది ప్రజలు ఫిర్యాదు చేస్తే లక్ష మందిని దాడులు చేసి చంపేస్తారా ఇది ప్రజాస్వామ్యమా, ఎమర్జెన్సీ ఇలా కార్యకర్తలను రౌడీల్లాగా పెంచి పోషించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో బీహార్ లా మారుతుంది.. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి దురాక్రమంలో దౌర్జన్యాలు చేయకుండా అవినీతిని అరికట్టాలి యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## నిర్వాసితులకు న్యాయ సేవలు అందిస్తాం



**మెలియాపుట్టి, జులై 12, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని చీపురుపల్లి ఆఫ్సోర్ నిర్వాసితుల సమస్యలను తెలుసుకోవడానికి సుడ చైర్మన్ కొరికాన రవికుమార్ , జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవాని ఆదేశాల మేరకు శ్రీకాకుళం లీగల్ టీం వడ్డేపల్లి జ్యోతిర్మయి ,గొంటి చంద్ర మోహన్ చీపురుపల్లి గ్రామాన్ని శనివారం సందర్శించారు. లీగల్ టీం నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులకు కొరికాన రవికుమార్ ,కొరికాన భవాని అండగా ఉంటారన్నారు.నిర్వాసితులకు న్యాయ సలహాలు అందించి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, న్యాయవాది అంకడాల వేణుగోపాలరావు, తిరునగరి ప్రసాద్,చీపురుపల్లి సర్పంచ్, ఎవ్వరి ఈశ్వరరావు, దొర విజయ్ కుమార్ , మాజీ ఎంపీటీసీ నందిగాం సింహాద్రి, సిగిలివలస వీరస్వామి, సిరియాల బెనర్జీ తోపాటు గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేసాం కాబట్టే
## తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చాం
### : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూలై 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీకాకుళం నగర పరిధిలోని 11,12,13,14 వార్డులలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధినీ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు . తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ శిర రమణయ్య , పట్టణ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మెమో 57 సాధనకై 18న కలెక్టరేట్ వద్ద నిరసన..
### - జిల్లా కన్వీనర్ కొత్తకోట.శ్రీహరి డిమాండ్



**నరసన్నపేట, జూలై 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం NGO హెూమ్ లో జరిగిన మెమో 57 సాధన సమితి సమావేశం లో జిల్లా కన్వీనర్ కే శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రాప్తికి అర్హత ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని,ఇందుకు ఈ ప్రభుత్వం తమ యువగళం పాదయాత్ర లో లోకేష్ మాట ఇచ్చారని,వారు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమ మాట నిలబెట్టుకొని మెమో 57 ను అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని పేర్కొన్నారు.01-01-2004 కు ముందు నోటిఫికేషన్ వచ్చి కొన్ని అడ్మినిస్ట్రేటివ్ కారణాలవల్ల జాయినింగ్స్ లేట్ అయినప్పటికీ పిఎఫ్ ఆర్ డి ఏ చట్టం అమలకు ముందే నోటిఫికేషన్ వచ్చినందున వీరందరూ పాత పెన్షన్ కి అర్హులేనని అందుకోసం అర్హత కలిగిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11,000 మందికి పాత్ర పెన్షన్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం తప్పదనిపేర్కొన్నారు. ఆదివారం ప్రతీ బాధితుడు తమ తమ ఇంటిలోనే గృహ దీక్షను చేపట్టాలని అలాగే ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల వద్ద నిరసన దీక్ష ను 2003 ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని,కావున శ్రీకాకుళం జిల్లా బాధిత ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ కు అధిక సంఖ్యలో హాజరై పాతపింఛన్ సాధనలో భాగస్వామ్యం కావాలని కోరారు ,ఈ సమావేశంలో జిల్లా కోకన్వీనర్లు అంబటి లక్ష్మణరావు ,అట్టడ.తిరుమలేశ్వరరావు కోర్ కమిటీ సభ్యులు,గురుగుబెల్లి. భాస్కరరావు, నంబూరి కృష్ణా రావు ఇప్పిలి.సురేశ్ కుమార్ ,దుంపల. అనిల్ బాబు,కే.రామకృష్ణ, రమణ, ఫాల్గుణ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం రైతులకు అందుబాటులో సేవలు
### - డిసిసిబి చైర్మన్ శివ్వాల



**ఆమదాలవలస, జులై 12, మేజర్‌న్యూస్:** సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన తనకు జిల్లా రైతులందరికీ సేవలందించే పదవి లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. సరుబుజ్జిలి మండలం కొత్తకోట సహకార సంఘ అధ్యక్షులుగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ తనకు కల్పించిన బాధ్యతలను రైతులందరికీ సేవలందిస్తూ సద్వినియోగం చేసుకుంటానన్నారు. ముఖ్యంగా గత వైకాపా పాలనలో జిల్లాలోఎన్నో సహకార సంఘాల పాలకవర్గాలు అధికారులు కలసి నిధుల దుర్వినియోగంతో పాటు రైతులను తప్పుదోవ పట్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిసిసిబి చైర్మన్ గా కొత్తకోట సహకార సంఘం తో పాటు జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తూ, రైతులందరికీ ప్రభుత్వం నుండి రావలసిన వ్యవసాయ రుణాలు, ఇతర పథకాలు అందించడానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో బీవీ సన్యాసిరావు, విశ్రాంత ఎంపీడీవో మునగవలస రవీంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు అంబల్ల రాంబాబు, కొత్తకోట సర్పంచ్ సురవరపు జగదీష్, టిడిపి నాయకులు నందివాడ గోవిందరావు, కందుల వెంకట్రావు, మీసాల రామారావు పాల్గొన్నారు.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కండి

### - పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ - మండల సమితి నూతన కార్యదర్శిగా నాలుగవసారి ఎన్నికైన పీట్ల పోతురాజు




**చింతపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమా యత్తం కావాలని సిపిఐ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ దిశ నిర్దేశం చేశారు. ఆ పార్టీ 23వ మండల మహాసభ స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ లో ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారా యణ ల ఆధ్వర్యంలో 17 మందితో మండల సమితి ని ఏర్పాటు చేశారు. వీరిలో పేట్ల పోతురాజు ను నాలుగో సారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు సహాయ కార్యదర్శులు గా పోత్తూరు చిన్నారావు, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు లు, మరికొందరు సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మండల కార్యదర్శిగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పీట్ల పోతురాజును వారి కార్యవర్గాన్ని అభినందిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ మన్య ప్రాంతం లో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీకి నేటికీ ఆదరణ తగ్గలేదన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వా లు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రతి క్షణం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పార్టీ ఉద్య మాల వలననే ఈ ప్రాంతంలో చాలామందికి భూమిని కల్పించడంతోపాటు గ్రామాల ఏర్పాటుకు సిపిఐ పార్టీ కృషి చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, పోత్తూరు చిన్నారావు, షేక్ రెహ్మాన్ (బుజ్జి) గంజారి రమణ, గెమ్మెల కుజ్జన్న, బాలన్న, సేందేరి రాంబాబు, గొల్లోరి కామేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక, జూలై 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాదం వితరణ శనివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిత్తన అప్పల రెడ్డి లక్ష్మీ దంపతుల మనవడు గణేష్ కుమార్, వందన ప్రియ కుమారుడు పౌరస్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే అన్నారు. స్వామివారిని ఏడు వారాలు దీక్ష పూని స్వామి వారిని నిష్టగా పూజలు చేసి దీక్ష విరమించుకొని మనసులో కోరికలు స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ అర్చకులు శ్రీనివాసా చార్యుల పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి శ్రావణి నక్షత్రం స్వామివారి పుట్టినరోజు సందర్భంగా మహాభిషేకం పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు స్వామి వారికి అభిషేకంలో పండ్లు, పల్లరసాలు, చక్కెర, పాలు మొదలగు అభిషేకముకు అవసరమైన పదార్థం ఏదైనా స్వామివారికి సమర్పించుకోవచ్చు అని ఆలయ నిర్వహకులు తెలియజేశారు. పెదగంట్యాడ ప్రాంతానికి పైడిమాంబ కోలాటం టీం వారు కోలాటం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాండ్రంగి జయరాజ్, పిట్ట ప్రకాశ్ రెడ్డి,గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి,చిన్నమ్మలు, చిట్టమ్మ, బొబ్బిలి స్వాతి, ఎస్ ప్రభావతి, హిమజ, పద్మ, శరగడం సావిత్రమ్మ, రమ, పండురి సత్యవతి, ఉషారాణి, కాంతమ్మ, కే భవాని, జి కుమారి, లీల, రూప దేవి, కే భవాని , గవరలక్ష్మి మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బకాయి పడ్డ ఉపాధి కూలీల డబ్బులు తక్షణమే చెల్లించాలి



**చింతపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయి డబ్బు లను వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లోతు గడ్డ పంచాయతీ తురుతం పాడు గ్రామాన్ని ఆయన సందర్శించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టి కి తీసుకొని వెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా, ఏ ఒక్కరికి ఉపాధి హామీ డబ్బులు రాలేదని వాపోయా రన్నారు. ఒక్కొక్కరికి ఎనిమిది వారాల ఉపాధి కూలీల డబ్బు లు రావాలని వారు తెలిపార న్నారు. పనిచేసిన కూలీలకు చట్ట ప్రకారం 15 రోజుల్లోగా కూలీ డబ్బులు చెల్లించాలని, కానీ నెలలు గడుస్తున్నప్పటికీ కూలీలకు డబ్బులు సకాలంలో చెల్లించక పోవడం వలన ఉపాధి హామీ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదని అన్నారు. ఆనాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం తెస్తే నేటి బిజెపి కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నేరుగా కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ కూలీ లకు రావలసిన బకాయి సొమ్మును వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఉపాధి కూలీలతో ఉద్యమాలు చేయడం తప్పదని అన్నారు. ఉపాధి కూలీలకు ఒకరోజు కూలి 600 రూపాయలు చేయాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పని చేసే ప్రదేశంలో మెడికల్ కిట్ మరియు కూలీలు సేద తీరడానికి టెంటు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు, గుణపాలు పారలు ఇవ్వాలన్నారు ఉపాధి కూలీల సొమ్ము చింతపల్లి మండలం లో కోటి రూపాయల పైగా ఉండవచ్చునని ఇప్పటికైనా సకాలంలో చెల్లించకపోతే ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సంఘం నాయకులు మజ్జి రాంబాబు, ఉపాధి కూలీలు కొర్ర రాజేంద్ర , గమ్మెలు సన్యాసిరావు, పాంగి భాస్కరరావు, కొర్ర సూరి బాబు, కొర్ర నాగేంద్ర పాల్గొన్నారు.

## లైగండ పంచాయతీలో టిడిపి ఏక గ్రీవ ఎన్నిక

### టిడిపి పంచాయతీ అధ్యక్షులుగా సత్యారావు



**దుంబ్రిగుడ, జూలై 12, మేజర్‌న్యూస్:** మండలంలోని లైగెండ గ్రామ పంచాయతీ టిడిపి ఎన్నికలు దుంబ్రిగుడ మండల ఎన్నికల పరిశీలకులు పాంగి రాము, లోకేష్ మండల పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తుడుము సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. పంచాయతీ అధ్యక్షులుగా తాంగుల సత్యారావు, ఉపాధ్యక్షులుగా పాంగి మహదేవ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి చంద్రదాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన పనులను తమ వంతు కష్టపడి పని చేస్తామని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. అలాగే పార్టీ తమను గుర్తించి ఇచ్చిన ఈ పదవిని తమ వంతు కష్టపడి పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ మెంబర్షిప్ ఇంచార్జ్, తూటంగి పార్టీ ప్రెసిడెంట్ తాంగుల రాజ్ కుమార్, ఒంబి మాజీ సర్పంచ్ కిల్లో ఆనంద్, మాజీ సర్పంచ్ చిన్న గెన్ను, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి స్వామి, సింహాద్రి, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, గుంటసీమ పార్టీ అధ్యక్షులు జక్కయ్య, కిల్లో రాంబాబు, కొర్రా శామ్యూల్, పాంగి జోగులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగించాలి

### - కళాశాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నవ భరత్




**చింతపల్లి, జూలై 12, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి కేంద్రంగా నిర్వ హించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఈ ఏడాది (2025- 2026 విద్యా సంవత్సరం) నుంచి యధావిధిగా కొనసా గించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రీమల నవ భరత్ అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి లో ఉన్నటు వంటి సేంద్రీయ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలను శనివారం ఆయన సందర్శించా రు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ,చింతపల్లి సేంద్రియ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యా లను , కళాశాల మూసివేత కు గల కారణాల పై ఆరా తీయడం జరిగిందని ఆయన అన్నారు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతా ధికారులు వివిధ కారణాలను చూపించుతూ, సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మూసివేయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. వ్యవసాయ కళాశాలను మూసివేత ఆలోచన తో గిరిజన ప్రాంత విద్యార్థుల కు సేంద్రీయ వ్యవసాయ విద్య దూరం కాబోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు లేకపోతే, అందుకు కావలసిన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించవ లసిన అవసరం ప్రభుత్వ అధికారులపై ఉందని ఆయన అన్నారు.అంతేగాని వివిధ కారణాలు చూపించి, ఉన్న కళాశాలను మూసివేయడం మంచిది కాదని ఆయన అభి ప్రాయం వ్యక్తం చేశారు. పాలి టెక్నిక్ కళాశాల నిర్వ హణకు సంబంధించి అన్ని రకాలుగా సౌకర్యాలు చింతపల్లి లో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ మేరకు గిరిజన ప్రాంత పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించి, మూసివేత ఉత్తర్వు లను ఉపసంహరించు కోవడమే కాకుండా యధావిధి గా వ్యవసాయ కళాశాల లో అడ్మిషన్ల ప్రక్రియ జరిగేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్ టి సెల్ కో జి ఆర్డినేటర్ వంతల గోపినాథ్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు రామచందర్ రావు తో పాటు శెట్టి ప్రసాద్ వంతల బాబురావు కొర్ర రాంబాబు, వంతల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రీన్ ట్రెండ్స్ సెలూన్' ప్రారంభం

**విశాఖపట్నం, జూలై 12, మేజర్‌న్యూస్:** హెయిర్ కట్ నుంచి బ్రైడల్ లుక్ వరకు కస్టమర్ల విశ్వాసాన్ని చూరగొన్న 'గ్రీన్ ట్రెండ్స్ సెలూన్' ను గాజువాక చినగంట్యాడలో హనూస్ ఫిలిం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సినీ నటి సురభి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులు, మహిళల ఆదరణ పొందుతున్న సెలూన్ ఇదన్నారు. ఇక్కడ పని చేస్తున్న వారంతా శిక్షణ తీసుకున్న వారేనన్నారు. ఈ సెలూన్ ఈ ప్రాంతీయుల ఆదరణ పొందాలని అభిలషించారు. ఈ సందర్భంగా ప్రాంఛైజీ ప్రతినిధులు బూరాడపతి దివ్య, బాసిరెడ్డి దివ్యా రెడ్డి, అల్లు నీలవేణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ బ్రాండ్ కు ఎంతో పేరుందన్నారు. ట్రెండ్ కు అనుగుణంగా హెయిర్ కట్ మా ప్రత్యకతన్నారు. వినియోగదారుల అభిరుచులను దృష్టిలో పెట్టుకొని సేవలు అందిస్తామన్నారు. కూర్మన్నపాలెంలో మరో సెలూన్ కూడా ఈరోజు ప్రారంభించామన్నారు. ఈ రెండు ప్రాంతాలలో ఉన్న ఈ సెలూన్లను ఆదరించాలని కోరారు. సందడి చేసిన సురభి గాజువాక చినగంట్యాడలో ఏర్పాటు చేసిన గ్రీన్ ట్రెండ్స్ ప్రారంభోత్సవానికి సినీ నటి సురభి వస్తున్నారని తెలిసి ఆమె అభిమానులు అక్కడకు చేరుకున్నారు. ఆమె అభిమానుల కోలాహలంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ముందుగా సెలూన్ ప్రారంభించారు. అనంతరం అక్కడ కస్టమర్లకు ఉన్న సేవలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత బయటకు వచ్చి అభిమానులను పలకరించారు. కొంతమందితో సెల్ఫీలు దిగారు.

# కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం పేరుతో ప్రజలను మోసం చేస్తోంది



**పాతపట్నం, జులై 12, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో 'తల్లికి వందనం' కూడా ఒకటి అని, అయితే దాని అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు అన్నారు. అర్హత నిబంధనలు (కొర్రీలు) పెట్టి లబ్దిదారుల సంఖ్యను తగ్గించిందన్నారు. పత్రికా సమావేశంలో రెడ్డి శాంతి గారు మాట్లాడుతూ, ఎన్నికల ముందు తాయిలాల హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత తన హామీలను విస్మరిస్తోందని మండిపడ్డారు. 'తల్లికి వందనం' పథకం విషయంలో ప్రభుత్వం కొత్తగా అర్హత నిబంధనలు (కొర్రీలు) విధించిందని, దీనివల్ల లబ్దిదారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. "ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన పథకాలను ఇప్పుడు అమలు చేయడానికి ప్రభుత్వం చేతులెత్తేస్తోంది. 'తల్లికి వందనం' పథకం పేరుతో తల్లులను మోసం చేస్తోంది. అర్హత నిబంధనల పేరుతో అడ్డుగోడలు సృష్టించి, లబ్దిదారుల సంఖ్యను తగ్గించి, పేద తల్లులకు తీరని అన్యాయం చేస్తోంది," అన్నారు. ఎన్నిలకు ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరుతో ప్రజలకు హామీలుఇచ్చి, వాటిని అమలు చేయకుండా ఏడాదికాలంపాటు చంద్రబాబు కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, అరాచకంగా పరిపాలన చేసింది. ఏడాది పాలన తర్వాతకూడా, చేసిన వాగ్దానాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి కనిపించడం లేదు. ప్రజలను మోసం చేయడ మే లక్ష్యంగా ముందు కు సాగుతోంది. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అమ్మ ఒడి పథకం, ప్రతి ఏటా క్రమం తప్పకుండా అమల వుతుంటే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపథకాన్ని రద్దుచేసి గత విద్యాసంవ త్సరంలో తల్లులకు డబ్బులు ఇవ్వకుండా ఎగనామం పెట్టారు. కూటమి ప్రభుత్వం తక్షణమే 'తల్లికి వందనం' పథకాన్ని ఎటువంటి కొర్రీలు లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి వర్తింపజేయాలి. నియోజకవర్గంలో చాలా మంది అర్హులై ఉండికూడా వారికి సాకులు చెప్పి ఎగనామం పెట్టారు. తక్షణమే అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలని లేనిపక్షంలో వైయస్సార్‌సీపీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించండి.



**కొత్తూరు, జులై 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు రెల్లి వీధి కి ఆనుకొని ఉన్న బిసి కాలనీ లో రోడ్డు మధ్య లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ యల్ తులసీ వర ప్రసాద రావు విద్యుత్ అధికారులకు కోరారు.రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం అడ్డుగా ఉందని దీనివల్ల వీధిలో ఉన్న వారు ఇబ్బందులు పడు తున్నారని వైస్ యంపిపి సబ్ స్టేషన్ ఎ ఇ కి ఫోన్ లో తెలియజేశారు.విద్యుత్ శాఖ అధికారులకు పలుసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని, అందువల్ల తమ దృష్టి కి తీసుకొని వచ్చినట్లు వీధిలో ఉన్న వారు వెల్లడించారు.విద్యుత్ స్తంభం మార్చడానికి మేన్ పవర్ ఇస్తామని వైస్ యంపిపి ఎలక్ట్రికల్ ఎ ఇ తెలియ జేశారు.తక్షణమే పోల్ తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.సమ్మాన ఉదయ్,పట్ట భాస్కరరావు, గేదెల వెంకట కృష్ణ, ఊర్లాపు కృష్ణారావు ,ఆగతముడి రామారావు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని

# సూర్య తేజ కళాశాల

### గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్



**పలాస, జులై 12, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కాశీబుగ్గ లో గల సూర్య తేజ జూనియర్ కళాశాల ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తరగతులు నిర్వహిస్తోందని కనుక సూర్యతేజ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం కాశీబుగ్గ లో గల కళాశాలను సందర్శించి సెలవు దినం రోజు తరగతులు నిర్వహిస్తున్న సూర్య తేజ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నా కూడా విద్యాశాఖ అధికారులు స్పందన కరువైందని మండిపడ్డారు.విద్యార్థులకు సెలవు దినం నాడు తరగతుల నిర్వహించి యంత్రాలుగా తయారు చేస్తున్నారని అన్నారు.కనీసం ఆడుకోవడానికి ఆట స్థలం లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వేల రూపాయలు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు.తక్షణమే ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## మన్యం జిల్లా నుంచి ఒడిషాకు అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత





**పాతపట్నం, జులై 12, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలోని కడుము గ్రామం నుంచి బైలు దేరిన పిడిఎస్ బియ్యం లారీ. పాచిపెంట మండలం పి.కోనవలస చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కొత్తూరు మండలం కడుమ గ్రామం నుండి ఒడిశా రాష్ట్రంలోని నవరంగాపూర్ కు వెళ్తున్న AP39-UU-4289 లారీనీ తనిఖీ చేయగా వాహనంలో పిడిఎస్ బియ్యంగా ఉన్నట్లు గుర్తించారు. లారీలో 34,800 కిలోల బరువున్న 700 బస్తాల బియ్యం ఉండగా వాటి విలువ దాదాపు 15,83,400/- విలువ ఉంటుందని అంచనా వేసారు. ఈ పిడిఎస్ బియ్యం కొత్తూరు మండలం కడుమ గ్రామంనకు చెందిన రైస్ మిల్ యజమాని గోవిందరావు అక్రమంగా ఒడిషాకు రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ పిడిఎస్ బియ్యం కడుమ, పరిసర గ్రామాలలోని తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారుల నుండి సేకరించి ఒడిశా రాష్ట్రంలోని నవరంగపూర్ లో అమ్ముతున్నట్లు లారీ డ్రైవరు విచారణలో తెలియచేసాడు. దీంతో విజిలెన్స్ అధికారులు 700 బస్తాల పిడిఎస్ బియ్యం మరియు లారీని స్వాధీనం చేసుకుని సిఎస్‌డిటికి అప్పగించారు. EC చట్టం 1955 లోని 6(ఎ) 7(1) సెక్షన్ల కింద గోవిందరావు మరియు మానేపల్లి వెంకటేష్ (లారీ డ్రైవర్)లపై కేసులు నమోదు చేసి, మరియు తగునట్టి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఎస్‌డిటికి విజిలెన్స్ అధికారులు తెలియచేసారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు ఇన్స్పెక్టర్ సింహాచలం, సబ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ కానిస్టేబుళ్లు పురుషోత్తమ, తిరుపతిరావు మరియు రెవెన్యూశాఖ అధికారి హేమలత, పాచిపెంట సీఎస్ డీటీ పాల్గొన్నారు.

## విశేష పూజలందుకుంటున్న నీలకంఠేశ్వరుడు

### - ఏడాదిలో 6 నెలలు నీటిలో..
### - మరో ఆరు నెలలు బయట



**పాతపట్నం, జులై 12, మేజర్‌న్యూస్:** పాతపట్నంలో కొలువైన నీలకంఠేశ్వర ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ దేవాలయంలో శివలింగం సంవత్సరంలో ఆరు నెలల పాటు నీటిలో.. మరో ఆరు నెలలు బయట ఉంటూ విశేష పూజలందుకుంటోంది. ఏటా కార్తీక మాసంలో ఇక్కడ విశిష్ట,ధార్మిక పూజలు జరుగుతాయి. అలాగే శివ రాత్రి రోజున లింగోద్భవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. వాస్తవంగా 17వ శతాబ్దంలో పద్మనాభగజపతి, నారాయణదేవయే హయాంలో 1674వ సంవత్సరంలో పాతపట్నానికి పశ్చిమాన మహేంద్ర తనయ నదికి ఆవల ఈ ఆలయాన్ని నిర్మించారు. అయితే ఎక్కడా చూడని విధంగా ఈ ఆలయంలో శివ లింగం జూలై మొదలుకొని జన వరి వరకూ గర్భగుడిలో నీటిలోనే ఉంటుంది. ఈ ఐదునెలలు గర్భ గుడి బయట నుంచే పూజలు నిర్వహిస్తారు. మహేంద్రతనయలో నీరు పెరగడం వల్ల ఆరునెలల పాటు శివలింగం నీటిలోనే ఉంటుందనేది స్థానికుల అభిప్రాయం. ఇక ఫిబ్రవరి నుంచి మే వరకూ మాత్రమే భక్తులకు లింగదర్శనం జరుగుతుంది. ఈ ఆలయ ప్రాంగణంలోనే కాశీ విశ్వనాథుడు, రామేశ్వరుడు, మంజునాథుడు, కేదారేశ్వరుడు, సోమేశ్వర స్వామి ఉప ఆలయాలు ఉన్నాయి. ఈ కారణంగా ఈ ఆలయానికి పంచలింగేశ్వర దేవాలయమనే పేరుకూడా ఉంది. ఇక్కడ విఘ్నేశ్వర, పార్వతీదేవి ఆలయాలతో పాటు పంచలో హాలతో ఏర్పాటు చేసిన నందీశ్వరుని విగ్రహం చూపరులకు విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఆలయం చుట్టూ ఒడిశా సంప్రదాయాల మేళవింపుతో కూడిన శిల్పాలు భక్తులను కనువిందు చేస్తాయి. ఈ ఆలయ మహిమకు దర్పం పట్టేవిధంగా ఒడిశాకు చెందిన పర్లా కిమిడి బృందావన్ పేలస్ మొదలుకొని శివాలయ ప్రాంగణం వరకూ మహేంద్ర తనయ నదీగర్భంలో పవిత్రమైన విభూది పళ్ల లభ్యమవుతుండడం విశేషం. ఇదిలాఉండగా ఇటీవల కాలంలో దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్తులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఆలయానికి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆలయం పక్కన ఉన్న మహేంద్ర తనయ నదిలో నీరు పెరగడంతో నీలకంఠేశ్వర ఆలయ గర్భగుడిలోని స్వామివారి శివలింగం చుట్టూ నీరు చేరుకుంది. ఈ నీరు సుమారు ఆరు నెలలు ఉండడంతో భక్తులు నేడునుండి స్వామివారి దర్శనం కోసం రెండు రాష్ట్రాల భక్తులు పోటెత్తుతారు.

# అన్ని కేజీబీవీలు శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

## అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిషనర్ ఏ రామారావు






**లక్కవరపుకోట, జూలై 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల అన్ని కేజీబీవీలలో చదివే విద్యార్థినిలు శత శాతం ఉత్తీర్ణత సాధించాలని అదే ఈ ఏడాది లక్ష్యంగా పెట్టు కున్నా మని సర్వ శిక్ష అభియాన్ జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిషనర్ డాక్టర్ ఏ రామారావు అన్నారు శనివారం ఎల్ కోట కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఉల్లాశాన్ని అందించే క్రీడలను అందించాలని తద్వారా వారిలోని ఒత్తిడి తగ్గి చదువుపై శ్రద్ధ పెరుగుతుందని చదువును చదవడం కాకుండా వారిలో జ్ఞానాన్ని పెంచేది లా ఉండాలని అప్పుడే ఆ చదువుకి సార్థకత లభిస్తుందని ఆ విధంగా విద్యాబోధన జరగాలని సూచించారు విద్యార్థినిలతో కలిసి ఆయన సెటిల్ బ్యాట్మెంటన్ కాసేపు ఆడారు ఈ సందర్భంగా అంతటి పెద్ద అధికారి తమతో ఆటలాడి తమను ఉత్సాహపరిచినందుకు విద్యార్థినిలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని వ్యక్తిగత సుభ్రత వైపు కూడా విద్యార్థులు దృష్టి పెట్టాలని అప్పుడే అనారోగ్యం బా రిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం తద్వారా మంచి విద్యను అభ్యసించగలమని అనారోగ్యం గల శరీరంతో ఎవరు ఏ పని చేయలేరని కనుక ఆరోగ్యం పట్ల శ్రద్ధ తప్పనిసరి అని అన్నారు తల్లిదండ్రులను వదిలి ఇక్కడ హాస్టల్లో ఉంటూ విద్యని అభ్యసిస్తున్న వారికి మనం ఏ లోటు రాకుండా చూసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు ర్యాంకులే ప్రధానంగా మార్కులే ఆశయంగా ప్రతి ఒక్క విద్యార్థి ఈ రోజుల్లో పరుగులు పెడుతున్నారని దీనివల్ల ఎక్కువ ఒత్తిడికి లోనవుతున్నారని ప్రణాళిక బద్ధంగా పాఠ్యాంశాలపై దృష్టి పెడితే ఒత్తిడి లేని విద్యను అభ్యసించివచ్చని తద్వారా జ్ఞానవంతమైన చదువును పొంది ఆ చదువును భవిష్యత్తు అభివృద్ధికి ఉపయోగించుకోగలమని అటువంటి చదువే అందరికీ లాభదాయకమన్నారు పిల్లలకు ఎటువంటి లోటుపాట్లు వచ్చిన వారి పట్ల అజాగ్రత్త వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు కొత్తవలస కేజీబీవీ లో జరిగిన అగ్నిప్రమాదం దురదృష్టకరమైన సంఘటనని అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టంగా భావించాలని జిల్లాలోని కేజీబీవీలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమాల్లో ఎల్ కోట ఎస్ ఓ ప్రవీణ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## బుదరాయవలస ఎస్సై లోకేశ్ కుమార్



**మెరకముడిదాం, జూలై 12, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బుదరాయవలస ఎస్ఐ లోకేశ్ కుమార్ పిలుపునిచ్చారు .జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు మెరకముడిదాం మండలంలో గర్భాం మోడల్ స్కూల్ నందు, చిన బంటుపల్లి, చెల్లాపురం ,విశ్వనాథపురం చిన మంత్రిపేట గ్రామాల నందు వివిధ ప్రాంతాల్లో “సంకల్పం సంకల్ప రథం” నిలిపి, మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందో, సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తాయన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్ కుమార్ పిలుపు నిచ్చారు.

# ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి భరోసా ఇస్తుందన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, జూలై 12, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు మరింత చేరువుగా నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శృంగవరపుకోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎల్ కోట లోని తన క్యాంపు కార్యాలయం నందు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు...15 మందికి గాను మొత్తం కలిపి 11,09,363 /- లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ “వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఎంతగానో భరోసా ఇస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సహృదయంతో పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వర్తించని అనేకమంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,గొరపల్లి రాము,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పీటీసీ లు కరెడ్ల ఈశ్వరరావు,కోళ్ల శ్రీను మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం కలెక్టరేట్, జూలై 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. శనివారం వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ వ్యవసాయ అధికారులు మరియు మార్క్‌ఫెడ్ అధికారుల తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు అవసరమైన ఎరువులు మరియు విత్తనాలు పుష్కలంగా ఉన్నాయని , రైతులు ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12,948 హెక్టార్లలో వివిధ పంటల సాగు మొదలైందని తెలిపారు. పంటల సాగును బట్టి రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జూలై నెలలో 6825 మెట్రిక్ టన్నుల యూరియా , 290 మెట్రిక్ టన్నుల డీఏపీ , 2117 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు , మరియు 585 మెట్రిక్ టన్నుల ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 14,404 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట విస్తీర్ణాన్ని బట్టి మరిన్ని ఎరువులు జిల్లాకు రానున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల బీమాపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాబట్టి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరియు ఎరువుల విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ నెం. 8331056279కు సంప్రదించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

## - విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు



**విజయనగరం క్రైమ్, జూలై 12, మేజర్‌న్యూస్:** విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వహించాలంటే సంబంధిత వ్యక్తులు ముందస్తుగా పోలీసుశాఖ అనుమతి పొందాలని విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 30 పోలీసు చట్టం-1861, నెల రోజులపాటు అమలులో ఉంటుందన్నారు. ఈ చట్టం ప్రకారం విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ చట్టం-1861లోని సెక్షన్ 30 ప్రకారం ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు మొదలైన వాటి నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంతత దృష్ట్యా, వివిధ రాజకీయ పార్టీలు/సమూహాలు/సంస్థలు ఊరేగింపులు, సమావేశాలు, ధర్నాలు, బంద్ పిలుపులు, రోడ్లపై మరియు రోడ్డు పక్కన గుమిగూడటం, రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉంది. ఒకేసారి, ఒకే చోట రోడ్ షోలు మరియు ఊరేగింపులు నిర్వహించినప్పుడు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి వివిధ పార్టీలు/సమూహాలు నిర్వహించే ఇటువంటి బహిరంగ సభలు లేదా ఊరేగింపులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాంతిభద్రతలు మరియు ప్రజల ప్రశాంతత దృష్ట్యా, ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు మరియు ధర్నాలు మొదలైన వాటికి విజయనగరం సబ్-డివిజనల్ పోలీస్ అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. కావున, ప్రజలు గమనించాలని, తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు కోరారు.

# సుపరిపాలన తోనే రాష్ట్ర అభివృద్ధి

## తెదేపా మండల అధ్యక్షుడు దుర్యోధన



**పలాస, జూలై 12, మేజర్‌న్యూస్:** సుపరిపాలన తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పలాస నియోజకవర్గం మందస తెదేపా మండల అధ్యక్షుడు భావన.దుర్యోధన అన్నారు.ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా శనివారం నారాయణపురం గ్రామ పంచాయితీలో గల పెద్ద కేశుపురం,చిన్న కేశుపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి పాలన,పలాస నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌతు శిరీష పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు అడుగులు వేస్తున్నాయిని, ప్రతి ఇంట్లో పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు.అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనతో సంతోషంగా ఉన్నట్లు కొనియాడారు.ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం,పలాస నియోజకవర్గంలో గౌతు శిరీష గత ఏడాదిగా చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు వివరిస్తూ,సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బమ్మిడి కర్రయ్య,ప్రధాన కార్యదర్శి సాలిన మాధవరావు,తమిరి భాస్కరరావు, క్లస్టర్ కన్వీనర్ ముంజేటి చంద్రశేఖర్, మంగళ పాత్రో,బొంగి దామోదర్,మల్లేన జనార్దన్, రెయ్యి రాజు,శివంగి మురళి, దమయంతి, ధర్మారావు, యూనిట్, బూత్, కేఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు'లో ప్రజా సంక్షేమ



**మెలియాపుట్టి, జూలై 12, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చేసి చూపించిందని కోసమాల పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలంలోని మెలియాపుట్టి ,కోసమాల, పద్దూరు తదితర గ్రామాలలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలు వివరిస్తూ, సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులకు కడుపు మండిపోతుందన్నారు. వైకాపా అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు ఉన్నారు.

# అర్హులైన వారి జాబితా సిద్ధం చేయండి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## ఇళ్ల పట్టాల పంపిణీకి రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం



**కోటబొమ్మాళి, జూలై 12, మేజర్‌న్యూస్:** అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీకి స్థలాన్ని సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ అంశాలపై నందిగాం మండలంకు సంబంధించి , పలాస, టెక్కలి మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రస్తుతం గృహ నిర్మాణ లే అవుట్లు లో ఎంతమంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొన్నది, నిర్మాణం జరపవలసిన లబ్ధిదారుల వివరాలు అధికారులను ప్రశ్నించగా నందిగాం మండలంలోని లే అవుట్ లో 1453 గృహాలు అర్హులకు మంజూరు చేయగా 236 మంది లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం జరపగా, 1021 ఇళ్ల స్థలాలు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సొంతింటి కల సాకరానికి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయాలని దృఢనిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను సమగ్ర ప్రణాళికతో, జాబితాను సిద్ధం చేయాలని టెక్కలి, పలాస రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎం.కృష్ణ మూర్తి, వెంకటేష్ లను ఆదేశించారు. త్వరలో పంపిణీకి చేసేందుకు వీలుగా అర్హుల జాబితాను తయారు చేయాలని చెప్పారు. ఇళ్ల స్థలాల లే అవుట్ లను స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. నిర్దిష్ట ప్రణాళికా బద్ధంగా ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కృష్ణమూర్తి, వెంకటేష్, సంబంధిత తాసిల్దార్ లు పాల్గొన్నారు.

# 12 ఎం ఎల్ డి మంచినీటి శుద్ధి కర్మాగారం, సిద్ధార్థ నగర్లో సమస్యలను తక్షణం పరిష్కరించాలి



**గాజువాక, జూలై 12, మేజర్‌న్యూస్:**గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో 12 MLD ట్రీట్మెంట్ ప్లాంట్ ను టీ.డీ.పీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్) నీటి సరఫరా విభాగం ఎస్ ఇ కె.వి.ఎన్ రవి తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న 12 MLD ట్రీట్మెంట్ ప్లాంట్ 86,87 వార్డు లకు మంచినీటి సరఫరాను అందిస్తుంది. నివాసితులు యొక్క వినియోగం పెరగడం వల్ల ప్రస్తుత నీటి సరఫరా సామర్థ్యం సరిపోవడం లేదని, mvv & mk పార్క్ మరియు అభిరామ్ కన్స్ట్రక్షన్ లాంటి పెద్ద పెద్ద అపార్ట్మెంట్లకు నీళ్లు ఇవ్వాలి అంటే మరో 12 M L D మంచినీటి శుద్ధి కర్మాగారం అవసరమని ఈ సమస్యను పరిష్కరించ మని టి.డిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లామ న్నారు. పాత 12 ప్లాంట్లో ఉన్న సమస్యలు క్లారిఫైయర్ బ్రిడ్జి పనిచేయటం లేదు, ఆలం మిక్స్ చేసే ఫ్యాన్లు మరియు మోటర్లు పనిచేయట్లేదని, ప్రస్తుతం ఉన్న ఆరు మోటర్లకు నాలుగు మోటర్లే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ సరిపోనందున దాని ప్లేస్ లో కొత్త ట్రాన్స్ఫార్మ అమర్చమని, ప్రతి సంవత్సరం?ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ కొరకు 19.80 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మెయింటెనెన్స్ సరిగా చేయడం లేదు అని నివేదిక సమర్పించగా వారి ఆదేశాల మేరకు సంబంధించిన అధికారులు 87 వ వార్డు సిద్ధార్థ నగర్ లో గల 12 మంచినీటి శుద్ధి కర్మాగారంను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారని జగన్ తెలిపారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించాలనే సంకల్పం గురించి స్పీకర్‌కు వివరించారు



**అక్కయ్యపాలెం, జూలై 12, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం షాది ఖాన్ కళ్యాణ మండపంలో శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం ప్రారంభోత్సవం

విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ... 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు త్వరలో ప్రతి వార్డులో "బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

2014లో రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో పరిపాలనలో అనుభవం ఉందని చంద్రబాబు నాయుడుకి ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించి



పరిపాలించడంలో విఫలం చెందితే నాడు ప్రతిపక్ష నేతగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అనేక పోరాటాలు చేసిన నాటి ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రజలకు ధైర్యాన్ని నింపాలని వారికి భరోసాగా ఉండాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి పాదయాత్రలో ప్రజలు దగ్గర నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధ్యాయనం చేసి ఆసమస్యలను పరిష్కారించడానికి ఎలాంటి పదకాలు తీసుకువస్తే రాష్ట్రంలో పేదరికం నిర్మూలించగలుగుతాము అని నవరత్నాలు పథకాలు రూపొందించారని..అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన మాటమీద నిలబడి చెప్పినదానికంటే మిన్నగా చెప్పిన సమయం కన్నా ముందుగా ప్రతి సంక్షేమ పథకం కూడా అమలు చేసారని అన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన,బిజెపి, పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలందరినీ నమ్మించి,మోసగించి, అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి కష్టాలను తెచ్చే విధంగా ప్రతి అంశంలో వివక్ష చూపిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నించే ప్రతి గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తూ తప్పుడు కేసులతో అరాచకాలతో ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం చెందిందని మండిపడ్డారు..2019 నుండి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి గారు సారథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తే.. చంద్రబాబు నాయుడు ఇప్పటికీ కూడా కల్లబొల్లి కబుర్లు చెబుతూ పరిపాలన చేయడం లో విఫలం చెంది నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా అమలు అయిపోయాయని వారికున్న ప్రచార మాధ్యమాలు ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల రాజీపడవద్దు



**సీతానగరం, జులై 12, మేజర్ న్యూస్:** గురుకులాలు, వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల రాజీపడవద్దని సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమం. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వసతి గృహ వార్డెన్లను ఆదేశించారు. మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు రూ.143 కోట్లు నిధులు ఇచ్చామని, జిల్లాకు రూ. 3 కోట్లు మంజూరుచేసినట్లు చెప్పారు. ముఖ్యంగా అందమైన టైల్స్ వేయడం, వంటగది, మరుగు దొడ్లను బాగా చేయించాలని సూచించారు. వసతి గృహాల్లో చెప్పులు ఉన్న పదిమంది విద్యార్థులను చూసి తన సొంత నిధులతో చెప్పులు కొనుకోవాలని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈశ్వరరావు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర. బి సి ఓ ఎస్ రూపవతి. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొమ్మినేని లక్ష్మణరావు. కంకణపల్లి అరవింద్ తో పాటు మండల పరిధిలో పలు శాఖల అధికారులు.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడగల్లులో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయులు స్వామి, ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం, జులై 12 మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండలంలో నిడగల్లు గ్రామంలో టిడిపి పార్టీ నాయకులు గాజాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం భారీ ఊరేగింపుతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయులు స్వామి, ఎమ్మెల్యే విజయ్ చంద్ర కి ఘనస్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే. మంత్రి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలిసి వారి కష్టసుఖాలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కాలంలో పెన్షన్ పెంపు తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ అన్నా క్యాంటీన్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసినట్లు వెల్లడించారు త్వరలోనే మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాలన పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉండాలని ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వైసిపి కుట్ర చేస్తూ ఉందని మండిపడ్డారు గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతోందని వెల్లడించారు. తల్లికి వందనం పెన్షన్ పెంపు అన్నా క్యాంటీన్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ. టిడిపి నాయకులు టి సూర్యనారాయణ. బొమ్మినేని లక్ష్మణ రావు. గొట్టాపు అప్పారావు. భోగి శంకర్. కంకణపల్లి అరవింద్. కర్రి శంకర్రావు తో పాటు పలువురు గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల ఎన్నికలకు ఏర్పాటు పూర్తి: అర్జునరావు



**గరుగుబిల్లి, జులై 12, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని పార్వతీపురం తాలు కా యూనిట్ అధ్యక్షులు నాలి అర్జునరావు, కార్యదర్శి ఎమ్ శ్రీరా ములు కోరారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ ఎన్నికలను పార్వతీపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈసందర్భంగా అధ్య క్షులు అర్జునరావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్న ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ ఎన్నికలకు సంబంధించి తగు ఏర్పాట్లు పూర్తి చేయడం జరి గిందని వెల్లడించారు. ఉదయం 9 గం నుండి 10 గంటల వరకు నామి నేషన్లు స్వీకరించనున్నామని తెలి పారు. అదేవిధంగా నామినేషన్లు ఎక్కువ వచ్చిన యెడల ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఎన్నికలు నిర్వ హించడం జరుగుతుందని చెప్పారు. పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా ఏ రమణమూర్తి వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల పరిశీల కులుగా వి రాంబాబు వ్యవహరించ నున్నారని అర్జునరావు తెలిపారు. ఈఎన్నికలలో పార్వతీపురం, కొమ రాడ, గరుగుబిల్లి మండలాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు.

## విజిలెన్స్ అధికారుల వేధింపుల నుండి కాపాడండి



**చీపురుపల్లి జులై 12 మేజర్ న్యూస్:** రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న తమపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి తమను వేధింపులకు గురి చేస్తున్నారంటూ ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అమ్మకాలు చేసుకుంటున్న వ్యాపారులు స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు కి మొర పెట్టుకున్నారు. తమ వ్యాపార దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులను జరిపి కేసులు నమోదు చేసి బయో ఆందోళనకు గురి చేస్తున్నారని పరువు వ్యాపారస్తులు, ట్రేడర్స్ యజమానులు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావుకు శనివారం ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు దాడుల నుంచి తమను రక్షించాలని మొరపెట్టుకున్నారు. తమ వ్యాపారంలో చిన్న చిన్న తప్పులు ఉన్నప్పటికీ సిక్స్ ఏ కేసులు నమోదు చేయడం ఆందోళన గురి కావాల్సి వస్తుందంటూ ఎమ్మెల్యే వద్ద మొర పెట్టుకున్నారు. ఎరువులు యూరియా 245 ఈఎక్స్ విజయనగరం నుండి సరఫరా అవుతుందని దానిలో కిరాయి, లోడింగ్ కొరకు అదనంగా రూ.35 లు ఖర్చు అవుతుందంటూ వర్తకులు వివరించారు. అంతేకాకుండా ఎస్ ఎన్ డి రకాల లింకులు అదనంగా రూ.3 వేలు కట్టవలసిన పరిస్థితి నెలకొంది అంటూ ఎమ్మెల్యే వద్ద వాపోయారు. యూరియా ఎం ఆర్ పి ధర రూ.266 లు ఉన్నప్పటికీ తమకు ఫ్లోలో రావడంలేదని దీని కారణంగా ఎరువులు అమ్మకాల కోసం ఇబ్బందులు పడుతున్నామని వర్తకులు ఎమ్మెల్యేకు తెలిపారు. తమ సమస్యల పట్ల దృష్టిసారించి పరిష్కరించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఎరువులు, విత్తన వ్యాపారులు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చింది

### వైసిపి మన్యం జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు





**గుమ్మలక్ష్మీపురం, జులై 12 (మేజర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి అధిక అధికారంలోకి వచ్చిందని, త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వైసిపి మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిషత్ రాజు అన్నారు. శనివారం కురుపాం నియోజకవర్గం వైస్సార్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బాబు షూరిటీ మోసం గేరంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరీక్షిత్ రాజు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎలక్షన్ లో తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేశారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులు ఆడిన మాటలకు దీటైనా సమాధానం దమ్ము దౌర్యం ఎవరికీ లేదు అంటు,నేడు కురుపాం నియోజకవర్గం లో కూటమి నాయకులు అధికారంలో ఉన్నారు అంటే ఈ కోట పెట్టిన బిక్ష అని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. కోట పై కోట, గోడపై పెట్టె శ్రేద్దా ప్రజల సంక్షేమంపై పెడితే బాగుంటుందని హితవు పలికారు. మరి కొద్దిరోజులలో మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రతి గడప గడప కి వెల్లడం జరుగుతుందని అన్నారు. అనంతరం మాజీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజలకి తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. ఎన్నో ఆశలో పెట్టుకున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు పలు రకాలుగా మోసం చేస్తుందని ఇది ఎన్నటికీ నిలవదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% తెలంగాణ మంత్రి వర్గం ఆమోదం

### రాహుల్ గాంధీని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు పోతల టీం..



**విశాఖపట్నం, జులై 12, మేజర్న్యూస్:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం కేటాయించాలని శుక్రవారం జరిగిన తెలంగాణ మంత్రి వర్గం సమావేశంలో నిర్ణయం తీసుకుంది..

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడూ బీసీలందరూ రుణపడి ఉంటారని ఓబీసీ జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాదు నాయుడు ఏఐసిసి పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నీ కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇప్పించడంలో ఓబీసీ జాతీయ అధ్యక్షుడు ప్రసాదు నాయుడు కష్టం మరువలేనిదని ఆయన తిరగలేని తొక్క లేని గడప లేదని అలాగే పాలకపక్షం, ప్రతిపక్షం నాయకుల దగ్గరకు వెళ్లి బీసీల పడుతున్న బాధను వెల్లబోసుకున్నారు ఆ ఫలితమే ఈరోజు తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చిందని అన్ని రాష్ట్రాల విద్యార్థి నాయకులు ఢిల్లీలో ఏఐసీసీ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అన్ని రాష్ట్రాల ప్రతినిధులు కలిసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.